SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

టెక్స్‌మో మోటార్లు అండ్ పంపులు
ఒకసంవత్సరము గ్యారంటీ ఫోన్ నం. 3347-గ్రామ్స్: TEXMOTOR
నకిలీలకు దూరం మోసపోకండి
టెక్స్‌మో ఇండస్ట్రీస్ (ఎం) కోయంబత్తూరు

ఆంధ్రపత్రిక

Regd. H. No. 506 FOUNDER DESOI HARAKA K. NAGESWARA RAO సంపుటం 56, సంచిక 195

శుభ సమయములకు చక్కని బహుమతులు
ప్రతి బంగారు, వెండి వగైరా పాత్ర పైగల మా పేరు శ్రేష్ఠతకు పనితనమునకు మీరు గ్యారంటీ

విజయవాడ, ఆదివారం 19 - 10 - 1969 THE ANDHRA PATRIKA ఉదయం ** 6 పుటలు 12 పైసలు

మూడురోజుల కుంభవృష్టి ఫలితంగా కృష్ణా డెల్టాలో విపరీత నష్టం

36 గంటల్లో 65 దుక్కుల వర్షం : పల్లపు గ్రామాలు, పంటచేలు మునక

కోతకు సిద్ధమైన వరిపంట మూడొవంతు నష్టమైపోయిందని రైతుల ఆందోళన

(ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి) విజయవాడ, అక్టోబరు 18 : మూడు రోజులుగా కురిసిన కుంభవృష్టి ఫలితంగా తూర్పు కృష్ణా జిల్లాలో గుడివాడ, దివి, బందరు, కైకలూరు తాలూకాల్లో, ఇనుమిక్కిలిగా దివి తాలూకాలోను, కృష్ణా, పశ్చిమ డెల్టాలోను విపరీతమైన నష్టం సంభవించింది.

15వ తేదీ రాత్రినుంచి 17వరకు సుమారు 800 మిల్లీమీటర్లు (సుమారు 65 దుక్కుల) కుండపోతగా వర్షం కురవడంతో దివి తాలూకా మొత్తం జలప్రళయానికి గురి అయినట్లు అయింది. తలగడదీవి గ్రామం, పాలకాయతిప్ప గ్రామం కొట్టుకుపోయినట్లు తెలుస్తున్నది.

లంకపల్లి సమీపంలో గుండేరుకు నిర్మించిన పాలుగులు గండి వంతెన కాలువ చిన్నవి కావడంవల్ల, వరదనీరు బంగాళాఖాతంలోకి వెంటనే పోవడానికి అవరోధం ఏర్పడింది. గుండేరు ప్రవాహం వంతెన గోడలకు ఎగదన్ని వందున, పొంగిపోయి దిగువ గ్రామాలను, పంటచేలను ముంచి వేసింది. కొన్ని గ్రామాలలో పంటచేలమీదనే పడవలు నడిచాయి. కొన్ని గ్రామాలలోకి పైదుకాల్వల వెంట డింగీలు వచ్చాయి.

గుడివాడ తాలూకాలో సుమారు 30 దుక్కుల వర్షం పడింది. ఈ ఉదయం వరకు పూర్తిగా తెరపి ఇవ్వలేదు.

ఈ వర్షం మూలంగా మాగాణి పంట మూడవవంతు నీటిపాలు అయి నాశనమైపోయినట్లు రైతులు చెబుతున్నారు. ముఖ్యమైన మదురు నాటు పడి పరిహసు రోజులలో కోతకు వచ్చే పాల అక్కుళ్లు, డొంగ వన్నాలు వగైరా పంట ధ్వంసమై పోయింది. లేతగా నాట్లు పడిన పైరు నీటిలో తేలుతున్నది. ఈ నీరు రెండు, మూడు రోజులలో తీయక పోయినట్లయితే, ఇది కూడా చేతికి దక్కదని రైతులు భయపడుతున్నారు.

మురుగు వసరులు సరిగా లేని కారణాన, పల్లపు గ్రామాలు పారిజనవాడలు ముంపుకు గురిఅయినాయి. ఈ గ్రామాలవారి నిత్యజీవితం కష్టంగా వుంది. త్రాగడానికి మంచి నీరు దొరకడం లేదు. తెరువులు, బావులు వరద నీటితో వున్నాయి. ఆ నీటిని త్రాగడానికి జనం జంకుతున్నారు. కొన్ని చోట్ల చలి జ్వరాలు కూడా ప్రారంభమైనాయి. కొన్ని చోట్ల మట్టిగోళ్లు మాత్రమే కాక, రాతి గోడలు కూడా పడిపోయాయి.

ప్రళయంగా వచ్చి పడుతున్న వరద నీటి ప్రవాహాన్ని తప్పించుకొనడానికి గ్రామస్థులు ఎక్కడికక్కడ రెహువులకు, రోడ్లకు గండ్లు కొట్టారు. దీనితో రహదార్లు పూర్తి రాకపోకలకు అవరోధం కలిగింది. వరద నీటి ప్రవాహానికి కొన్ని తెలు నీటిలు వేశారు.

అవనిగడ్డలో నడుం లోతు నీరు నిలిచింది. హెచ్‌పిడేవి, చల్లపల్లి, పర్చూరుగడ్డ, కొడారిపేడ్డ రోడ్లు మీద మూడు ప్రవాహంగా నీరు తరలి పోతున్నది.

అవనిగడ్డ నుంచి విజయవాడకు చల్లపల్లి, కొడాలి, పామర్రు మీదుగా ప్రయాణం చేస్తూ వుంటే, ఇరు వైపుల కనుచూపుమేర దూరం మూడు రోజుల క్రిందట పచ్చని దుప్పటి పరచినట్టు కనిపించిన వరి చేలు, పెద్ద చెరువు వలె కనిపిస్తున్నాయి. మొదట నాట్లు పడి బాగా పెరిగిన పంట నీటిలో పడి పోయింది. లేత నాట్లు పడిన పంట నీటిలో వేలాడుతున్నది. పంట కాల్వలు, బోదెలు, పైదుకాల్వలు అనే వివక్షత లేకుండా ప్రతి అంగుళం నేల వరదనీటిలో మునిగివుంది.

ఈ ఏడాది మాగాణి పంటకు ఇది మూడవ దెబ్బ. నాట్ల సమయంలో భారీ వర్షాలు నష్టం తెచ్చాయి. కొన్ని చోట్ల నాట్లు పడలేదు. దాన్నా పంటకు తుఫాను దెబ్బకొట్టింది. ఇప్పుడు కోతలసమయం వచ్చేసరికి ఈ వర్షం మొత్తంగా ముంచివేసింది.

ఇంతవరకు వర్షాలు లేని కారణాన, పొలాలు పంటలకోసం ఎరువులు విపరీతంగా వాడటం వల్ల పంట బాగా వచ్చింది. మూడు పుట్టల కాయలు అని కొందరు రైతులు మీద్యగా మాట్లాడుకోవడం కనిపించింది. ఇప్పుడు వర్షం వచ్చి కాయలు తడి చేసి మూడుకావడం కలవడి పడుతున్నాయి. ముఖ్యంగా (మూడో పంటలు) పప్పుశనగలు పాడయ్యాయి.

పశ్చాదికి నీరు నిల్వలుగా ప్రాంతాల్లో కాల్వలు, పిల్లు, చెరువుల ఒర్పు పేరుపడి పంటల ఒర్పులతో రైతులు పర్యవసిస్తున్నారు. ప్లాస్టిక్ పెయింట్లు, ఆయిల్ ఇంజనుకూడా నీటిమునిగిపోయాయి. విద్యుత్ స్థంభాలు కొన్ని గ్రామాలు చీకటిలో కాపురం చేశాయి.

మూడు పంటల పథకం అమలు జరిగే ప్రాంతాల్లో ఒక పంట దక్కింది. చేబ్రోలు నుంచి రెండోపంట వస్తుందని రైతులు అంటారు.

వరదనీరు రెండు మూడు రోజుల్లో లాగి వేస్తే నష్టం కొంత తగ్గవచ్చునని ఆశపడుతున్నారు. మురుగునీటివసరులు సరిగా లేకపోవడం దీని మూడు రోజుల్లో తగ్గడం అసంభవమని, ఎగువ ప్రాంతాల నీళ్లు వస్తూనే ఉండటం

(మిగతా 4 వ పేజీలో

కృష్ణా పశ్చిమ డెల్టా ముంపు

తెనాలి, అక్టోబర్ 18 : శాసనసభ్యుడు శ్రీ వై. వెంకటరావు ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు.

15 తేదీ సాయంకాలం నుంచి ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీవర్షాల మూలంగుంటూరు జిల్లాలో కృష్ణా పశ్చిమడెల్టా యావత్తూ కూడా నీటిమునుగుకు గురి అయింది. వరిచేనన్నీ పొట్టుమీద వున్నాయి కంకులు పాలుపోసుకునే దశలో వున్నాయి రైతులు 1969 మేలో తుఫానుమూలంగా దాన్నాపంటను నష్టపోయి ఇప్పుడు ఎంతో వ్యయప్రయాసలకు వోర్చి పైరును పెంచుతున్నారు. తుఫాను మూలంగా చేలో కలుపు పెరగడంలో రైతులు పెద్ద మొత్తాలు ఖర్చుపెట్టవలసి వచ్చింది. అంతేకాకుండా ప్రభుత్వం అనుసరిస్తున్న అర్థం పర్థంలేని వైఖరి మూలంగా రసాయన ఎరువులకు కొరత ఏర్పడింది. బ్లాక్‌మార్కెటింగ్ విచ్చలవిడిగా సాగుతోంది.

వ్యవసాయ పనుల కోసం, పనిముట్లు, ఎరువులు కోసం పెద్ద మొత్తాలను ఖరు చెట్టిన రైతులు ఎంతగానో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

సరిఅయిన మురుగు పారుదల వసతులు వున్నట్లయితే పంటలకు నష్టం వాటిల్లి వుండేదికాదు. ఇప్పటి మురుగు కాల్వలు మూడు లక్షల ఎకరాల కోసం నూరేండ్లనాడు త్రవ్వబడినవి. అయుకట్టు నేడు రెట్టింపు అభివృద్ధి చెందింది. ఇప్పటి మురుగు కాల్వలు పంటకాల్వలు కోవలిసినవైన స్థితిలో వున్నాయి. అన్ని కాల్వలు ఇసుకపూడికలు చేసుకొని నీరు క్రింది ప్రాంతాలకు అందడం లేదు. కాల్వగట్లమీద ఇటుకల తయారీకి గట్లను ఇటుక ఉత్పత్తిదార్లు ఆక్రమించుకోడానికి అనుమతిస్తున్నందువల్ల కాల్వల గట్లపై ఖాళీవుండడంలేదు. దరిమిలా కాల్వలలో పూడికల తీయ పీలుకేక అవసరమైన నీటి సరఫరా జరగడంలేదు.

మురుగుకాల్వలకు సంబంధించినంతవరకు ఇసుకమేటలు చేసుకొనిపోయి అష్టవంకరలు తిరిగిపోయాయి. వాటిని లోతుతీయడం, వెడల్పు చేయడం వంకరలు లేకుండా చేయడం అవసరం. దీనివల్ల మురుగు త్వరితగతిని సముద్రంలోపోయి పంటలు మునుగక జరగకుండు. మురుగుకాల్వలపై తాళలనాటి ఇరుకువంతెనలు నీరుపోవడానికి పెద్ద అడ్డంగా వున్నాయి.

కాల్వలను మురుగుకాల్వలను వెంటనే మరమ్మతు చేయాలన్న రైతుల విన్నపాలు నిష్ప్రయోజనమయ్యాయి. అంటుచేత దాన్నా పంటకు నీరు ఇవ్వడం మానివేసి, కాల్వలు, మురుగుకాల్వల మరమ్మతుకు డిసెంబర్ నుంచి కాల్వలను మూసివేస్తున్నట్లు ప్రకటించాలి. తద్వారా భావి ప్రకృతి వైపరీత్యాలనుంచి రైతులను రక్షించాలి. లేదా రైతులు

(మిగతా 3 వ పేజీలో

పరిహద్దుపై చైనాతో చర్చలు

రష్యా ప్రతినిధివర్గం పెకింగ్ పయనం

మాస్కో, అక్టోబర్ 18 : వివాదాస్పదమైన చైనా, సోవియట్ సరిహద్దు వ్యవహారాన్ని గురించి చైనీయులతో చర్చలు జరుపడం కోసం రష్యా ప్రథమ ఉప విదేశాంగ మంత్రి శ్రీ వాసిలీ కుజ్నెత్సోవ్ నేడు కొంత మంది నిపుణులతో కలసి పెకింగ్ వెళ్లారు.

దవ్యత్ స్థాయిలో వివాదాలను పరిష్కరించడంలో శ్రీ కుజ్నెత్సోవ్ అగ్రగణ్యుడు నిపుణుడు.

రష్యా, చైనా బృందాల మధ్య చర్చలు అక్టోబర్ 20న ప్రారంభమవుతాయి. ప్రపంచంలోకెల్లా అతి పెద్దదయిన సరిహద్దు గుర్తింపు సాధనకు ఈ చర్చలలో కృషి చేస్తారు.

రష్యా ప్రధాని కొసిగిన్, చైనా ప్రధాని చౌఎన్‌లైలు గత నెలలో పెకింగ్‌లో కలుసుకొన్నప్పుడు ఈ చర్చలకు ఏర్పాట్లు జరిగాయి. ఆ వాటిలోని 8000 కిలో మీటర్ల సరిహద్దు పొడవునా సంఘర్షణలు జరగడం లేదని అభిజ్ఞవర్గాల ద్వారా తెలిసింది.

జలవలయంలో 20 గ్రామాలు

దివి తాలూకాలో పరిస్థితి

బందరు, అక్టోబర్ 18 : దివి తాలూకాలో వరం మూలంగా ముంపుకు గురి అయిన ప్రాంతాలలో ఆంధ్రపత్రిక విలేకరి పర్యటించినప్పుడు ఈ క్రింది వివరాలు తెలిశాయి:

అవనిగడ్డ దిగువవున్న 20 గ్రామాలలో గత నాలుగు రోజులుగా బయటివారికి ఎలాంటి సంబంధాలు లేకుండా పోయాయి. ఈ దివి తాలూకాలో మొత్తం 65 దుక్కుల వరం పడిందని గత 30 గంటలుగా ఇంత వరం తాము చూడలేదని ఎయో వృద్ధులు చెప్పారు.

కాల్వలకు మొత్తం మీద వంద గండ్లు రోడ్లకు 20 గండ్లు పడ్డాయి. అవనిగడ్డలో రెండడుగులపైగా నీరువున్నది. వానాయలంకా మార్కెట్ సెంటర్‌లోని గాంధి విగ్రహం వరకు నీరు వచ్చింది. అనేక ఇండ్లలోకూడా నీరు ప్రవహించింది. లక్ష్మీపురంలోని

(మిగతా 3 వ పేజీలో

రుమేనియా రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ నెనెస్కూ, ఆయన సతీమణి 15 వ తేదీన తాజ్‌మహల్ దర్శించారు.

కేరళ సంక్షోభం

మంత్రివర్గం కొనసాగింపు ప్రజల అభీష్టానికి విరుద్ధం

ఐక్యసంఘటన ఎన్నికల వాగ్దానాలను మార్క్సిస్టులు పూర్తిగా ఉల్లంఘించారని మినీ ఫ్రంట్ నిశిత విమర్శ

"అన్ని ప్రజాస్వామిక సూత్రాలను, ఎన్నికల సమయంలో ప్రజలకు ఐక్యసంఘటన చేసిన వాగ్దానాలను గాలికి వదిలివేసిన మార్క్సిస్టులు నిర్వహించే ప్రభుత్వంతో బాధ్యత పంచుకోవాలని తాము కాంక్షించడంలేదు", కేరళ ఐక్యసంఘటన మంత్రివర్గంనుంచి తొలగుగురు మంత్రులను నిన్న ఉపసంహరించిన నాలుగు మార్క్సిస్టేతర సమాజాలు నేడు ప్రకటించాయి.

త్రివేంద్రం, అక్టోబర్ 18.

తమ మంత్రులు రాజీనామాలు దాఖలుచేసిన పరిస్థితులను వివరిస్తూ, కమ్యూనిస్టుపార్టీ మార్క్సిస్టు, ఇండియన్ సోషలిస్టుపార్టీ, ఆర్. ఎస్. పి.ల కార్యదర్శులు వేరొక సంయుక్త సమిష్టి ప్రకటన జారీచేశారు.

"మంత్రివర్గాన్ని కొనసాగించడం, ప్రజలకు ఐక్యసంఘటన చేసిన వాగ్దానాలను, ఐక్యసంఘటనకు అనుకూలంగా ప్రజలలోఏర్పడిన తీర్పును ఉల్లంఘించడమేనని వారు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఐక్యసంఘటనలోని లోటుపాట్లను అవి మానాంతి లోపలుపుకుని, వాటిని చేయడానికి మార్క్సిస్టులు తమ అధికారాన్ని, సరిపలనా యంత్రాంగాన్ని వినియోగించుకుంటున్నారని ఈ నాలుగు మార్క్సిస్టేతర పక్షాలు ఆరోపించాయి.

ఈ నాలుగుపక్షాల నాయకులు మంత్రులు సుదీర్ఘమైన చర్చలు జరిపాక ఈ సంయుక్త ప్రకటన విడుదల చేయబడింది.

ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించడం వల్లనే రాజీనామాలు చేయవలసి వచ్చిందని కోయా, ముఖ్యమంత్రి అచ్యుతమేనన్‌కు లేఖలు వ్రాశారని శ్రీ కోయా చెప్పారు. రాజీనామా ఉపసంహరించుకోవలసిందిగా ఆయన వారిని కోరినప్పటికీ వారు ఆ విధంగా నిర్ణయించారని అడగ్గా, తాము ఆ విధంగా నిర్ణయించి ఆలోచించలేదని ఆయన జవాబిచ్చారు.

ఐక్యసంఘటన విస్తృతికి పూర్తి బాధ్యత మార్క్సిస్టుపార్టీదేనని ఈ నాలుగు పక్షాలకు

మిగతా 3 పేజీలో

దౌర్జన్యం వలన క్రికెట్ టెస్టుకు విఘాతం

హైదరాబాద్ స్టేడియంలో ప్రేక్షకుల అల్లరి: పోలీసులచే లాఠీచార్జి

హైదరాబాద్, అక్టోబర్ 18.

దౌర్జన్యపూరితమైన సంఘటనల కారణంగా భారత్-న్యూజిలాండ్ మూడవ క్రికెట్ టెస్టును నేడు ఆట ముగియవలసిన సమయానికి 20 నిముషాలకు ముందుగా నే ఆపివేయవలసి వచ్చింది. ఈ టెస్టు ఇన్నింగ్సు ప్రారంభమై నేటికి మూడవ రోజు.

89 పరుగులు భారత్ తన మొదటి ఇన్నింగ్స్‌ను పూర్తి చేసినట్లు ఈ ఆట జరుగుతున్న అరాబహాదూర్ స్టేడియం తూర్పు భాగం నుంచి ఇన్నరు ప్రేక్షకులు అడ్డుకంచెదూకి క్రీడా క్షేత్రంలో ప్రవేశించారు. హెలాంగార్డులు వారిని అరికట్టేసరికి వారిలో ఒకరిపై లాఠీ విసిరారు. అది ఆ వ్యక్తి తూటిదిగలగి అతను పడిపోయాడు. ఒక హెలాంగార్డు అతనిమీద కలియబడి అతన్ని తరుముకుపోయాడు.

ఈ దుకతో తూర్పు భాగం నుంచి పెక్కుమంది ప్రేక్షకులు ఒక్కుమ్మడిగా క్రీడా క్షేత్రంలోకి దూకారు.

అప్పుడు కేంద్ర రిజర్వు పోలీసులు రంగంలోకి వచ్చి, లాఠీలతో గుంపును తరిమికొట్టారు.

ప్రజలు పోలీసులపై రాళ్లు, సీసాలు, కర్రలు రాళ్లు వెచ్చలు వర్షంలా కురిపించడంతో పోలీసులు స్టాండులమీద క్రీడా క్షేత్రంలోకి వచ్చారు.

అదనపు సాయుధపోలీసులు కూడ వచ్చారు కాని అప్పటికి అల్లరి ఎదురు భాగానికి విస్తరించింది. అతిథుల కోసం కుర్చీలు ఏర్పాటు చేసిన విభాగంనుంచి పెక్కుమంది ప్రేక్షకులు కుర్చీలు విసిరివేశారు.

క్రీడా క్షేత్రంలో కొంత దహనకాండ కూడ జరిగింది.

పైన ఉన్న స్టాండులనుంచి కొందరు దిగి వచ్చి పెవిలియన్ ముందు గుమికూడిన పోలీసులు, హెలాంగార్డులతో వాగ్వివాదం ప్రారంభించారు. వారిలో కొందరు బరిలను తెచ్చి మెరుగుగా విసిరివేయడం ప్రారంభించారు.

పోలీసులు అప్పుడు పరిస్థితిని అదుపు చేయడానికి మిరోకపారి లెత్తాలు ప్రయోగించారు. సాయంత్రం 5-20 గంటలకు పరిస్థితి అదుపులోకి వచ్చినట్లు కనిపించింది.

తూర్పు విభాగం నుండి గుంపులుగా బయటికి వెళ్లిపోయిన ప్రేక్షకులు, స్టేడియంకు సుమారు గజాల దూరంలో ఉన్న వినాయకుని విగ్రహం వద్ద గుమికూడి రోడ్డుపై రాస్తారోకో అవరోధం కలిగించారు.

పోలీసులు ఇక్కడ పెక్కుసార్లు లాఠీచార్జి జరిపి గుంపులను అదిమివేసి తరిమికొట్టారు.

మూడవ రోజు ఆరంభమై గడచిన మూడు రోజుల్లోను క్రీడా కాలానికి నష్టం జరగడం ఇది మూడవసారి. రెండవ రోజు ఆట వాన వల్ల దెబ్బతిన్నది. నేటి ఉదయం పిచ్ మధ్యలో చేయగా ఉండడం వల్ల ఒక గంట సేపు ఆటకు అభ్యంతరం కలిగింది.

సురక్షితంగా సోయుజ్ - 8 భూమికి చేరిక

మాస్కో, అక్టోబర్ 18 రష్యా రోదసీ నౌక సోయుజ్—8 సురక్షితంగా భూమికి దిగింది. మూడు రోదసి నౌకల మీద ఏడుగురు వ్యోమగాములతో వారం రోజులకు ఉద్దేశించిన రోదసీ యాత్రా ప్రయోగ మిషనుపూర్తి నేడు జరిగింది

సోయుజ—8 వ్యోమగాములు కల్నల్ వ్లాడిమిర్‌షాట్సాలోవ్, లెఫ్టినెంట్ కర్నల్ అలెక్సీలియోనోవ్ కుశలంగా ఉన్నట్లు పేర్కొనబడింది మధ్య ఆసియాలో సంగరుకే కప్పబడి ఉన్న ప్రాంతంలో వారు దిగారు.

సోయుజ—7 విమ్న భూమండలానికి చేరినది. సోయుజ—6 గురువారం చేరింది సోయు —7లో ముగ్గురు, సోయుజ—6 లో ద్దరు వ్యోమగాములు ఉన్నారు

కజగస్తాన్‌కు ఉత్తరంగా 90 మైళ్లదూరంలో సోయుజ — 8 నేలకు దిగింది వారం రోజుల యాత్ర విజయవంతంగా పూర్తి అయినట్లు టెలివిజన్ వ్యాఖ్యాత పర్కొనడు.

వ్యోమగాములు అన్ని కార్యక్రమాలను పూర్తిగానిర్వహించారని కల్నల్ఆండ్రియన్ నిక్కొలయెవ్ పేర్కొన్నారు.

మానవాళికి సుదూరంలో ఉన్నతంగా విహరించగలమని తేలిందని టెలివిజన్ వీక్షకులు పేర్కొన్నారు

భారత కాలమానం ప్రకారం సాయంత్రం 2—40 గంటలకు సోయుజ—8 భూమికి చేరింది

కుమారి రమాదేవి నిరాహార దీక్ష

హైదరాబాద్, అక్టోబర్ 18. పదహారు సంవత్సరాల వయస్సుగల పాటశాల విద్యార్థిని, తెలంగాణా విద్యార్థిసంఘ కార్యవాహక సంఘం కన్వీనర్ కుమారి రమాదేవి ప్రత్యేక తెలంగాణా కోర్కెకు మద్దతుగా నేడు అమరణ నిరాహారదీక్షను ప్రారంభించారు.

తెలంగాణా సమస్యపై అమరణ నిరాహార దీక్ష జరిపిన విద్యార్థులలో కుమారి రమాదేవి తొమ్మదవారు. వైద్యవిద్యార్థి, తెలంగాణా విద్యార్థుల కార్యవాహక సంఘం అధ్యక్షుడు శ్రీ మల్లికార్జున్ కూడా నేటికి 9 రోజులు నుంచి నిరాహారదీక్ష జరుపుతున్నారు.

పత్రికా విలేకరులు అడిగిన ప్రశ్నలకు కుమారి రమాదేవి సమాధానమిస్తూ, దీక్షను ప్రారంభించడానికి తన తల్లిదండ్రుల అనుమతి పొందానని, నేటి ఉదయం నిరశనవ్రతారంభానికిముందు చాలా గట్టిగా ఆలోచించే నిర్ణయానికి వచ్చానని చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వముల లాటరీలు
త్వరపడండి! నేరే పోస్టుద్వారా మీ టిక్కెట్లను పొందండి

రాష్ట్రం	డ్రా తేది	మొదటి బహుమతి
తమిళనాడు	2 —10—69	రు. 1 00 000
పంజాబ్	24—10—69	రు. 6,00,000
కేరళ	26—10—69	రు. 1,00,000
రాజస్థాన్	31—10—69	రు. 2,50,000
హర్యానా	4—11—69	రు. 4,00,000
మహారాష్ట్ర	6—11—69	రు. 3,00,000
మధ్యప్రదేశ్	15—11—69	రు. 2,50,000
కాశ్మీర్	21—11—69	రు. 2,75,000
ఉత్తరప్రదేశ్	10—12—69	రు. 5,00,000
డి. వి. వి. లాటరీ	30—12—69	రు. 3,00,000
ఆంధ్రావెస్టర్	31—12—69	రు. 2,00,000
పశ్చిమబెంగాల్	....	రు 2 00 000
ఢిల్లీ ... రు. 3 00 000	అస్సాం	రు. 1 00 000

ఆంధ్రావెస్టర్ లాటరీ టికెట్ ఒక్కటికి 0.85 పైసలు మాత్రమే. మిగిలిన రాష్ట్రాల లాటరీ టికెట్ ఒక్కటికి రు 1—00 మాత్రమే.
పై లాటరీ టికెట్లు ఈ దిగువ అడ్రస్సులు ఎం. ఒ. పంపి పొందవచ్చును. టికెట్లు అందిన పోస్టులో పొందవలసిన మొత్తం 30 పైసలు (అర్థరూపాయి పోస్టేజి పొందవలసిన మొత్తం రు 1/— అదనముగా పంపవలెను.
తమిళనాడు, మహారాష్ట్ర లాటరీ టికెట్లు 20 కన్నా అంతకు పైబడిన కొన్నవారికి రిజిస్టర్డు పోస్టు ద్వారా పంపబడును.
పంజాబ్ ఏజంట్లకు మంచి కమిషన్ యివ్వబడును.
ముఖ్యంగా ఎం. ఒ. కూపన్ పంపే విధానము పూర్తిగా అర్థమైనట్లుగా పెద్ద అక్షరములలో వ్రాయండి.
To: Adv; Lottery House Phone: 5:036
రాయల్ రాఫిల్ డిస్ట్రిబ్యూటర్స్
లాటరీ టిక్కెట్లకు ప్రభుత్వలైసెన్సుదారులు మాత్రమే.
నెం: 3—5—1000,7 పై. ఎం.సి.ఎ. హౌస్, నారాయణగూడ, హైదరాబాద్29.

"కౌకమ్మ బిలకమ్మ కవలేమా కొద్దు
మా గొంది చెప్పిందే మా కంతో ముద్దు!
ముద్దులాలికో పాపాయిల పలుకులతో
మిమ్మల్ని ఆహ్లాద పరిచే చిత్రం!
రెడ్డిలాండ్ కంబైన్స్ వారి
ధర్మపత్ని
NAVRANG

చెట్టు కొమ్మన త్రేతాగాడే
ఆకుదులు యుద్ధరాకుమారుని బూతి
మత్తుగొమ్మాయి! తమలోకనిని ప్రేమించుమన్నాయి!
శ్రీవిరుల్ కంబైన్స్
అగ్నివీరుడు
నిర్మాణ నిర్వహణ
బి.విరులాచార్య-బి.వి.శ్రీనివాస్
VIJAYA

(శ్రీ) మోహన్ టిక్సన్

ఇంగ్లీషు— తెలుగు 1-2 మేరకంటి పాకెట్ సైజు పుల్ బాడీ 20 25

(శ్రీ) మోహన్ ప్యాన్సీ కీలు

3 నుండి 10 వ తరగతి వరకు అన్ని సబ్జక్టులకు లభించును.

3 వ తరగతి	రు. 1-25
4 వ తరగతి	రు. 1—50
5 వ తరగతి	రు. 2-00
10 వ తరగతి హిందీ టెస్ట్ పేపర్లు	రు. 1—50
10 వ తరగతి తెలుగు టెస్ట్ పేపర్లు	రు. 1-25
10 వ తరగతి ఇంగ్లీషు టెస్ట్ పేపర్లు	రు. 1—50
10 వ తరగతి సోషల్ టెస్ట్ పేపర్లు	రు. 1—50

—: ముఖ్యగమనిక :—

తెల్కులకు కూడా మోహన్ ప్యాన్ కీలు లభించును. 7 వ తరగతికి శ్రీ మోహన్ టెస్ట్ పేపర్లు కూడా కలవు.

శ్రీ మోహన్ వ్యాకరణమందారము 8, 9, 10 తరగతులకు రు. 1—50

శ్రీ మోహన్ బుక్ డిపో

సామరంగం వాక్, విజయవాడ-1

ప్రకటన

శ్రీ విజయవాడ మెడికల్ స్టోర్స్ పెద్దబజారు షాపులో ఒక జనరల్ టానిక్ సీసా కొనువారికి ఒక లాటరీ టికెట్టు ఉచితముగా యివ్వబడును. ఫోన్ 3-87

ముగింపు తేది. 31—12—69

జి ఆర్ కె. శర్మ, మేనేజరు

వైద్యము

నత్తియుందా ? డా: సూరత్‌కర్ "అంటీ స్టామర్ సెట్" వాడి నత్తగా మాట్లాడండి. లేకపోతే మీ డబ్బు తిరిగి. Ramakant Bros. 480, Shanwarpeth. Poona -30 ఉత్తరాల ద్వారా మాత్రమే వ్రాయవలెను.

వైద్యము

దీర్ఘరోగులకు ఉత్తమ వైద్యము

నపుంసకత్వము, శుక్ల నష్టము, వాస్తవ ప్రయోగము, అవసరకాలమందు అసంతృప్తి, ఉబ్బసము, బోదకాళ్లు, చెవుడు, కడుపు నొప్పి కుష్ఠు, బొల్లి, చర్మ వ్యాధులకు పోస్టు ద్వారా కూడా వైద్యము చేయబడును. శ్రీ బాలాజీ వైద్యశాల, డా. పి. కుమార స్వామిదేవర, టి.బి. రోడ్, తెనాలి.

హోమియోపతి

హోమియోపతి కోర్సు పాస్ అయ్యి ఉన్నట్లయితే, M. D. H.. Diploma పొందండి. ఉచిత ప్రాస్పెక్టస్ కొరకు వివరములకు Hind Homeopathic College. (A. P. M.) Sonepat (Haryana)

EDUCATIONAL

Account Test-Andhra Pradesh-For Special & Departmental Tests – Summaries & Previous Years' Questions/Answers Available. Prospectus free. Apply to :- Account Test Institute, Egmore, Madras-8.

రాఫిల్ టికెట్లు

తమిళవాడు లాటరీ టికెట్లు 2 కి 2-30; 5 కి 5-30. వలయువారు ఎం.ఓ. పంపండి. సిమ్లా ట్రేడింగ్ కార్పొరేషన్, పి.బి.3758 6, మెహమ్మద్ హుసేన్ వీధి, మద్రాసు—2.

ఉద్యోగములు

వెలకు రు. 650 జీతము లేక అంతకు మిషన్ పద్ధతి మీద జపాన్ ఆర్టు పిరెలు, టెరిలిన్ మాటింగులు, రెడీమేడ్ ఉడుపులు, నైలాన్ సాక్సు, టైస్, స్టైయిన్‌లెస్ స్టీల్ పాత్రలకు ఆర్డర్లు పొందుటకు పేర్లుమెన్ కావలెను. కాంపిటిషన్ వ్రాయగోరదమ్మవది. JAPAN AGENCIES (APM-5) P. Box 1194, DELHI-6.

మద్రాస్ V అసిస్టెంట్ సిటీసివిల్ కోర్టు

O. S. NO 2460/1969

వాది: ఎన్. పున్నవల్లిఅమ్మాళ్.

ప్రతివాది: ఎం. పద్మారావు నాయుడు.

ప్రామిసరీ నోటు తాలూకు రు. 1 360 మరియు ఖర్చులు రాబట్టుకొనుటకై దాఖలు చేయబడిన పై దావా అఖరు తీర్మానం నిమిత్తము పై కోర్టులో 31—10—69 తేదీ ఉ: 11 గంటలకు వాయిదా చేయబడివున్నది. ప్రతివాది ఆరోజు కోర్టుకు హాజరు కానిచో ఎక్స్‌పార్టీ డిక్రీ యివ్వబడును.

జి. ఆర్. ఎస్. చందర్‌రావు, వాది తరపు అడ్వకేటు.

శ్రీ షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసు : స్టీల్ స్ట్రీట్ హౌస్, 4వ ఫ్లోర్, దిన్ షా వాచా రోడ్, బొంబాయి—1

మద్రాసు / పోర్టు బ్లయర్

S.S. స్టేట్ ఆఫ్ బాంబే

పై నౌక మద్రాసునుండి పోర్టుబ్లయర్‌కు 20-10-69 తేదీ ఉ॥ 10 గంటలకు బయలుదేరును.

నౌకలో యొక్కు యేర్పాటు 20-10-69వ ఉ॥ 8 గంటలకు ప్రారంభమగును. నౌక రేవు వదలుటకు 48 గంటలు ముందుగా ప్రయాణీకులు తమ టిక్కెట్లు తీసుకోవలెను.

రవాణా సరకులు 18—10—1969 తేదీ మ॥ 12 గంటలలోగా చేరవేయుతకై నవీకరు, అట్లు చేయకున్నయెడల, సరకులు రవాణాకి అంగీకరింపబడవనియు గుర్తించ కొనగోరదమ్మవది.

ఇతర వివరములకు ఏజెంట్లను సం(పదించండి లేదా ఏజెంట్లు :

కే.పి.సి. షేక్ మహమ్మద్ రౌథర్ & కో

41, లింగచెట్టి వీధి, మద్రాసు-1.

టి.సి.:25756 (5 Lines) తంతి : 'SHIPINDIA'

విశాఖపట్టణం పోర్టు ట్రస్టు

టెండరు నోటీసు

"పోర్టు నివాస గృహములందలి 'ఎ' టైపు సింగిల్ మరియు డబుల్ గదుల నివాసగృహములకు గవాక్షము "ఫ్రేంలు వగైరా" చేయుటకై అనుభవుగల "కంట్రాక్టర్ల నుండి ఎర్లీత పొరపాటులో సీలు చేసిన టెండర్లు చీఫ్ ఇంజనీర్, విశాఖపట్టణం పోర్టు ట్రస్టు వారిచే 28—10—69 తేదీ సా.3-00 గంటల వరకు అందుకొనబడి ఆ రోజు సా. 3—05 గంటలకు టెండరు కమిటీ వారిచే హాజరైన టెండరర్ల సమక్షమున తెరువబడును.

టెండరు ఫారములు మరియు స్పెసిఫికేషనులు పగ్గెరా కావలసినవారు అఫీసు పనివేళయు యే దినమునందైనను టెండర్లు పెట్టు త్రింద రు. 10/— (పది రూపాయలు మాత్రం)వంతున పై నాన్‌రిఫండ్‌బుల్ & చీప్ అకౌంట్స్‌ఆఫీసర్, విశాఖపట్టణం పోర్టు ట్రస్టు వారికి చెల్లించిపొందిన రశీదును దరఖాస్తుతోపాటు జతపరచి పంపి చీఫ్ ఇంజనీరు, విశాఖపట్టణం పోర్టు ట్రస్టు వారి నుండి పొందవచ్చును.

టెండరుదారు గడువిన మూడు యేండ్లలోగా ఇటువంటి పనులు రు. 79,000 విలువకు తక్కువ కాకుండా చేసినట్లు తగిన ఋజువును దరఖాస్తుతోపాటు జతపర్చవలసి వలయును. అట్లు జతపర్చి పంపినయెడల టెండరు ఫారములు జారీ చేయబడవు.

టెండరు ఫారములు పగ్గెరా పోస్టుద్వారా కావలసినవారు ఒక్కొక్క సెట్టుకు రు. 10 (పది రూపాయలు మాత్రం) స్టాంకింగులు మరియు పోస్టు ఖర్చులకు కలిసి చెల్లించి పొందవచ్చును.

ఎస్టిమేటు మొత్తము రు.72,803/—

ఎస్. సుబ్బారావు, చీఫ్ యింజనీరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

రహదార్లు భవనములు శాఖ

బిడ్ టెండరు నోటీసు నం. 25694 — D3—60 తేది 20-9-69

పేరు చేసిన టెండర్లు, ఈ క్రింద సూచింపబడిన పనులకు శ్రీ కాకినాడ రహదార్లు భవనములు శాఖ సూపరింటెండింగ్ ఇంజనీరు వారిచే బిడ్ నం. కాంట్రాక్టు పద్ధతిపై తేది 19—11—69 బుధవారం మధ్యాహ్నం 3 గంటల వరకు తీసుకొనబడును. మిగతా వివరములు రహదార్లు భవనములు శాఖ సూపరింటెండింగ్ యింజనీరు, కాకినాడ వారి ఆఫీసు నుండి పొందవచ్చును.

వరుస నెం.	పని పేరు	ప్రథమ ధరావత్తు సొమ్ము	ధరావత్తు సొమ్ము ఎవరి ఖాతాకుట్టవలసినది	టెండరు పై డ్యూటీ అరీదు అమ్మకపు పన్నుతో సహా	కాంట్రాక్టు పని పూర్తి చేయు కాలము
1.	కాకినాడలో రమణయ్యపేట వద్ద ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీసుల బ్యారిలో అక్విజేషన్ పాన్‌డ్స్‌తో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించుటకు	రు. 5,000 రూ॥ అయిదు వేల మాత్రం	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పి. డబ్ల్యు.డి. రహదార్లు భవనములు స్పెషల్ బిల్డింగ్స్, కాకినాడ.	రు. 50/- రూ॥ యాభై మాత్రం	పని రెండు మాసములు
2.	రాజమండ్రిలో గవర్నమెంటు గరల్స్ హైయ్యర్ సెకండరీ కమ్—ట్రైనింగ్ స్కూలు భవనము కట్టుటకు. పని పర్కు: రాజమండ్రిలో గవర్నమెంటు గరల్స్ హైయ్యర్ సెకండరీ కమ్ ట్రైనింగ్ స్కూలు భవనము మొదటి అంతస్తు (First Floor) కట్టుటకు.	8,000 రూ॥ ఎనిమిది వేల మాత్రం	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పి.డబ్ల్యు.డి. రహదార్లు భవనములు స్పెషల్ బిల్డింగ్స్ కాకినాడ	60/- రూ॥ అరువది మాత్రం	పని రెండు మాసములు

టెండరు ఫారములకు శ్రీ పర్వనల్ అసిస్టెంటు వారి పేర దరఖాస్తు ఈ ఆఫీసు 1—11—69 తేది లోపున చేరునట్లు పంపవలెను. తర్వాతగా కంట్రాక్టర్లు మాత్రమే పై పనులకు టెండరు పెట్టుటకు అర్హులు.

(సం) సయ్యద్ బాద్షా మొహియుద్దీన్,
సూపరింటెండింగ్ యింజనీరు, పి. డబ్ల్యు. డి. రహదార్లు భవనములు శాఖ, కాకినాడ సర్కిల్, కాకినాడ.

స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియా

హైదరాబాద్ స్థానిక ప్రధాన కార్యాలయము

ఈ క్రింద తెలిపిన పరిశీలన పరీక్షలు మరియు ఈ శాఖలకు ఆఫీసర్ (అగ్రికల్చర్ ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి. [illegible] అగ్రికల్చర్ లేదా అగ్రికల్చర్ ఇంజనీరింగ్ లేదా టెక్నికల్ సైన్సులలో పట్టభద్రులై మొదటి లేక రెండవ తరగతి బాచిలర్స్ డిగ్రీ కలిగి యుండవలెను. అగ్రికల్చర్ సైన్సులు సంబంధించి పి డ్రాంచిలోగాని అనగా అగ్రికల్చర్ ఎకనామిక్స్, ఫారం మేనేజిమెంటు, అగ్రికల్చరల్ పార్టి కల్చర్, డయరీ సైన్సు మరియు అనిమల్ హస్బెండరీ, భూసారము, అగ్రికల్చరల్ కెమిస్ట్రీ, ప్లాంట్ పాథాలజీ అండ్ ఎక్స్‌టెన్షన్‌లో స్పెషలైజేషన్ మరియు లేదా అగ్రికల్చరింగములలో ఒక వ్యవసాయ విశ్వవిద్యాలయము / ప్రభుత్వ శాఖలు, లేక ఇతర సంస్థలలో అనుభవమున్నవారికి ప్రాధాన్యత చూపబడును.

సాధారణముగా అభ్యర్థులు 1 నవంబరు 1969 నాటికి 30 సంవత్సరములకు లోపు వయసు కలిగి యుండవలెను. వ్యవసాయ విశ్వ విద్యాలయము / ప్రభుత్వ శాఖలు లేక ఇతర సంస్థలలో అనుభవమున్న వారికి వయో పరిమితి పొడిగించబడును.

1) జీతం స్కేలు: అలవెన్సులు:—రు. 400—30—580—ఇబి—650—40—810—ఇబి—900—50—1100 మరియు కాలమునుబట్టి అమలులోనున్న నిబంధనల మేరకు కరువు భత్యము ఇంటి అద్దె అలవెన్సులు పై రా. ప్రస్తుతం కరువు భత్యము రేటు రు 500 వేతనములవరకు 40 శాతమును రు. 500కు మించి రు. 810 వరకు రు 35 శాతమును రు. 810కి మించి రు 1000 వరకు వేతనమునకు జీతంలో 30 శాతంకంటె పైగా నెలకు రు 40 వంతున పెరుగుదల తోనూ, 20 శాతం వేతనము, మరియు రు 40 స్థిరము రేటును, రు 1000 కి పైబడిన వేతనమునకు 20 శాతము వేతనము కనీస మొత్తము నెలకు రు 240 వంతున అనుమతించబడుచున్నది.

ఇంటిఅద్దె అలవెన్సు: నెలకు జీతంలో 15 శాతము. నెలకు కనీసము రు 90లకు మించకుండా, మరియు బొంబాయి, కలకత్తా, మద్రాసు, ఢిల్లీలో నెలకు కనీసం రు. 100లకు తగ్గకుండా 20 శాతం వేతనము మరియు బొంబాయి, కలకత్తా, మద్రాసు, ఢిల్లీ, హైదరాబాద్, బెంగుళూరు, కాన్పూరు, అహమ్మదాబాద్‌లో సిటీ సెన్సస్ పరిధిలో అలవెన్సు క్రింద గరిష్ట మొత్తము నెలకు రు 100కు మించకుండా [illegible] కలదు I మరియు II ప్రదేశములలో నెలకు రు 50లకు మించకుండా [illegible] 5 శాతం అన్వయించబడుతుంది. ఎన్నికైన అభ్యర్థులు [illegible] ప్రత్యేక అర్హతలు కలిగియున్నట్లయితే బ్యాంకు ఇచ్చిన సొరవు స్కేలులో పొందు ప్రారంభ వేతనము యివ్వబడుతుంది. కావున అట్టి అభ్యర్థులు దరఖాస్తు చేసేటప్పుడు వారు అంగీకరించే కనీసపు జీతమును తెలియపర్చవలెను.

2) ప్రొబేషను కాలపరిమితి: రెండు సంవత్సరములు.

3) ప్రావిడెంటుఫండు:— కన్ఫర్మేషన్ అయిన వెంటనే బ్యాంకు ప్రావిడెంటుఫండు సౌకర్యమును పొందుటకు అర్హులగుదురు. పథకము [illegible] ప్రకారం: నెలకు రు 810వరకు వేతనముగలవారు వేతనములో 8 1/3 శాతమును రు 810కు పైబడి వేతనముకల వారు వేతనములో 5 శాతమును ప్రావిడెంటు ఫండు క్రింద జమ చేయవలెను. బ్యాంకు దానికి సమానమైన మొత్తమును జమ చేయును.

4) పెన్షన్ లేక గ్రాట్యుయిటీ:— కన్ఫర్మేషను అయిన వెంటనే 35 సంవత్సరములకు లోపు వయస్సుకలిగిన వారయితే బ్యాంకు పెన్షన్‌ఫండ్‌లో మెంబరుషిప్ పొందగలరు. లేదా తగిన విధంగా గ్రాట్యుయిటీ యివ్వబడును.

దరఖాస్తులు అభ్యర్థుల స్వదస్తూరీలో వయసు, అర్హతలు, అనుభవము, నిర్వహించిన ఉద్యోగములు, బ్యాంకువారు కోరినట్లు చేయుటకు వీలు స్వర్తులు లేక రెండు సంస్థల పేర్లు తెలియపరుచుతూ సెక్రటరీ అండ్ లైబ్రరీ స్టేట్ బ్యాంక్‌ఆఫ్ ఇండియా. పర్సనల్ డిపార్టుమెంటు హైదరాబాద్ ఎల్. హౌస్. బి. వారికి పంపవలెను. దరఖాస్తులు వుంచిన కవరు పై భాగమున "పెక్చర్ల ఆఫీసరు ఉద్యోగమునకు దరఖాస్తు" అని స్పష్టంగా వ్రాయవలెను. సదరు దరఖాస్తులు అందవలసిన యోగ్యత పరిమితులో నవి 15 నవంబరు 1969 లోగా ఈ ఆఫీసుకు చేరవలెను.

అధికోత్పత్తిసాధనకై కొత్తచకిరఫ్యాక్టరీలు

— కేంద్ర మంత్రి షిండే వివరణ

బెంగుళూరు, అక్టోబర్ 18:

1973-74 సంవత్సరం నాటికి 47 లక్షల టన్నుల పంచదార వుత్పత్తి లక్ష్యసాధనకై ముఖ్యంగా సహకార రంగంలోని కొత్త కర్మాగారాలను, వున్నవాటిని విస్తృతపర్చటానికీ పారిశ్రామిక లైసెన్సులు, తొలి అనుమతి పత్రాలు మంజూరు చేసినట్లు కేంద్ర ఆహార వ్యవసాయ సహాయమంత్రి శ్రీ ఎ. పి. షిండే నేడిచ్చట పేర్కొన్నారు.

సహకార పంచదార కర్మాగారాల నిఖిలభారత సదస్సులో శ్రీ షిండే ప్రసంగిస్తూ కొత్తగా నిర్మాణం కానున్న పంచదార కర్మాగారాల్లో అధికభాగం ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, మహారాష్ట్ర, గుజరాత్, మైసూరు రాష్ట్రాలలో నిర్మాణం చేయనున్నట్లు పేర్కొన్నారు.

1965—66లో పంచదార అత్యధిక వుత్పత్తి 35.41 లక్షల టన్నులు కాగా, ఇప్పుడు పంచదార వుత్పత్తి 35.6 లక్షల టన్నులు అని మంత్రి అన్నారు.

పంచదార చెరకు వుత్పత్తి బహుముఖ కార్యక్రమం అని శ్రీ షిండే చెబుతూ ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తల పాత్ర ఎంతో ప్రముఖమైనదని అన్నారు.

ఎకరాకు అధికోత్పత్తి, నాణ్యత పెంపుదల, చెరుకునుండి అత్యధికంగా పంచదార ఉత్పత్తి—ఈ సమస్యలను శాస్త్రజ్ఞులు విజయవంతంగా పరిష్కరించాలని గూడా మంత్రి అన్నారు.

పంచదార పరిశ్రమలో మిగులుపదార్థాలను సక్రమంగా వినియోగించటానికి తగినంత పరిశోధన కార్యక్రమం చేపట్టాలి. పరిశోధన కార్యక్రమం ఆధునిక సాంకేతిక పద్ధతుల దృష్ట్యా కొనసాగాలి అని మంత్రి అన్నారు.

జపాన్ ప్రధాని ఇంటిపై బాంబు

7 గురు అరెస్టు

టోక్యో, అక్టోబరు 18: నెడక్కడ ప్రధాన మంత్రి ఇసాకు సాటో అధికార నివాసం ఆవరణలోకి పెట్రోలియం బాంబులు, విసిరిన 7 గురు యువకులను పోలీసులు నిర్బంధించి తీసుకున్నారు.

ఈ బాంబు మంటలను వెంటనే ఆర్పివేశారు.

నేటి ఉదయం అధికార పక్షమైన లిబిరల్ డెమొక్రాటిక్ పార్టీ ప్రధాన కార్యాలయం పైకి ఉక్కు గొట్టాలతో దాడి జరుపడానికి యువకులు గుంపు యత్నించిన అనంతరం ఈ సంఘటన జరిగింది. వీరిని పోలీసులు అరెస్టు చేశారు.

జాతీయోద్యమాలకు స్వీడన్ సహకారం

పోర్చుగల్ ఆక్షేపణకు తిరస్కృతి

స్టాక్‌హోమ్, అక్టోబరు 18: ఆఫ్రికాలోని పోర్చుగీసు వలసదేశాలలో కొనసాగుతున్న జాతీయ విముక్తి ఉద్యమాలకు తాను సహాయం చేస్తున్నదని పోర్చుగల్ తెలిపిన విరసనను స్వీడన్ తిరస్కరించింది.

పోర్చుగీసు విదేశాంగ మంత్రిత్వ శాఖకు పంపిన లేఖలో తాను పంపుతున్న సహాయం మానవతా కారణాలకు సంబంధించినదని 1968 నవంబరులో ఐక్యరాజ్యసమితి చేసిన తీర్మానానికి అనుగుణ్యమైనదని స్వీడన్ వివరించింది.

డ్రైవర్‌ను బెదిరించి టాక్సీ అపహరణ

కర్నూలులో సంఘటన

హైదరాబాద్, అక్టోబర్ 18 : గడచిన మంగళవారం రాత్రి కర్నూలులో ముగ్గురు వ్యక్తులు కత్తి చూపి బెదిరించి ఒక టాక్సీ డ్రైవర్‌నుంచి అతని టాక్సీని, ట్రాన్సిస్టర్‌ను, 70 రూపాయల రొక్కాన్ని ఎత్తుకు పోయారు.

ఒక గ్రామానికి వెళ్లడానికిగాను ఆ ముగ్గురు వ్యక్తులు ఆ టాక్సీని బాడుగకు కుదుర్చుకున్నారని ఇక్కడకు అందిన వార్త తెలుపుతున్నది. వారు నిర్మానుష్యంగా ఉన్న ఒక చోట టాక్సీని ఆపించారు. కత్తి చూపి డ్రైవర్‌ను బెదరించి, డబ్బు, ట్రాన్సిస్టర్‌ను తీసుకుని, అతన్ని టాక్సీనుంచి బయటికి త్రోసివేసి వారు టాక్సీలో పారిపోయారు.

పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

పరంగల్లుజిల్లా అడవిలో నక్సలైట్ల అరెస్టు

రెండు తుపాకుల స్వాధీనం

హైదరాబాద్, అక్టోబరు 18 : వరంగల్ జిల్లాలోని అడవులలో వరుసగా పోలీసులు బుధవారంనాడు కొంతమంది నక్సలైట్లను అరెస్టు చేసినట్లు సన్న ఇక్కడకు అందిన సమాచారం తెల్పుతోంది.

వారివద్ద రెండుతుపాకులు పట్టుబడ్డాయి.

Printed and Published by Rajeswara Rao Estates Priv. Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-2. Editor: S. Sambhu Prasad. Phone Vijayawada 5667 59-5

నిజలింగప్ప అభిప్రాయం

(1 వ పేజీ తరువాయి)

సమర్థించుకోవటంతో మాత్రమే) శ్రీ నిజలింగప్ప ఎన్నుడు తృప్తి చెంది పూరుకొంటారని కొందరి అభిప్రాయం అని ఒక విలేకరి సూచించారు.

స్వయం సమర్పన కూడా తమకు ఇష్టం లేదని శ్రీ నిజలింగప్ప పేర్కొని అంతా ఎన్ను పెద్ద కాంగ్రెసువాదుల పదోవనకు వదిలివేయటం నాకు అభిమతం'' అన్నారు.

"వీటి కోసం కాకుండా అంతా అంతరాత్మ నిర్ణయానికి వదిలివేయటం నా అభిమతం'' అని జరుగిన వివరించారు.

తమ అధ్యక్ష పదవీ కాలాన్ని తగ్గించివేసే ప్రయత్నం జరుగుతోందని ఒక విలేకరి అన్నారు.

అందుకు తానేమీచింతాక్రాంతులంకావటం లేదని శ్రీ నిజలింగప్ప జవాబిచ్చారు. పార్టీ తమను ఎన్నుకున్నది తమ విషయంలో ఏదీ చేయాలోకూడా పార్టీయే నిర్ణయించవలసి ఉంది అన్నారు. ఎల్లుగూ జానియర్ మంత్రులని ప్రధానమంత్రి తొలగించివేయటం గురించి ఆయన దృష్టికి తెచ్చి కాంగ్రెసు కార్యవర్గంలోని నామినేటెడ్ సభ్యులను మీరు కూడా తొలగిస్తారా ? అని ప్రశ్నించగా "అట్టి విషయాలను మనస్సులో ఆలోచించను కూడా ఆలోచించను. కొందరు సభ్యులను తొలగించివేశారని తమపై పరోక్ష గాళకు అవకాశం కల్గనివ్వను, అట్టి అవకాశం కల్పించను అని శ్రీ నిజలింగప్ప స్పష్టం చేశారు.

పార్టీలో క్రమశిక్షణ అవశ్యకతను పునరుద్ఘాటించి, "కేరళలో, పశ్చిమ బెంగాల్‌లో జరుగుతున్నది చూస్తే కాంగ్రెసువాదులు స్వార్థపూరిత స్వల్ప సంకుచిత వివాదాల బోలికి పోకుండా, అందరూ సమైక్యంగా ఉండటం మరీ ఆవశ్యకం అని బోధపడుతోంది'', అన్నారు. దేశంలో ఏమి జరుగుతున్నదీ యదార్థ దృష్టితో చూడాలని కాంగ్రెసు వాదులను ఆయన కోరారు.

వ్యక్తిగత కారణాలు, అల్ప విలేధాలతో తగాదాలకు తావీయరాదని పార్టీలో కావలసినది, ఇతోధిక సమన్వయత్వం, క్రమశిక్షణ, అని ఆయన పేర్కొన్నారు.

కేరళ మంత్రివర్గ సంక్షోభం గురించి వ్యాఖ్యానించమని కోరగా అక్కడ జరుగుతున్న సంఘటనలకు తాము ఏమాత్రం విచారిస్తుంటం లేదనీ, ఎందు చేతనంటే అక్కడి ప్రజలు హింసాయుతమైన పద్ధతులలో చిక్కుకుని ఉన్నారనీ, ప్రజల ఆస్తి ప్రాణాలను రక్షించలేని ప్రభుత్వం ఉండకుండా పోవటమే మంచిదనీ అన్నారు.

శ్రీ నిజలింగప్ప, నవంబరు 29 దాకా రాష్ట్రంలో ఉండి, ఆ రోజున ఢిల్లీ వెడతారు.

తేనె చిత్తూరులో (ఆంధ్రప్రదేశ్) గాంధిజీ విగ్రహం ఆవిష్కరించి తమ స్వస్థలం, దొణకొండ వెడతారు. నవంబరు 24వ తేదిన ఇక్కడకు వస్తారు.

త్రి'లు ఇప్పుడు అంత స్వేచ్ఛగా వ్రాయటంలేదు

శ్రీ నిజలింగప్ప అభిప్రాయం

బెంగుళూరు, అక్టోబర్ 18 : ఇప్పుడు పత్రికలు బాగా స్వేచ్ఛగా తమ విధులను నిర్వహించటం లేదని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఎస్ నిజలింగప్ప, నేడిక్కడ విలేకరులతో మాట్లాడుతూ పేర్కొన్నారు.

అట్లా ఎందుకు అనుకుంటున్నారు ? అని ప్రశ్నించగా శ్రీ నిజలింగప్ప ఒక వర్గం పత్రికలలో భయంతో కూడిన మనస్తత్వం'' పెరిగిందనీ, ఒకటి రెండు పత్రికలు మినహా మిగతా పత్రికలన్నీ ఈ భయపడే పరిస్థితికి గురి అయినవాయనీ ఆయన అన్నారు.

ఎటువంటి భయం ? అట్టి భయానికి కారణం ఏమిటి ? అని అడగా, అది తెలుసుకోవటంకంటే మీరు ఢిల్లీలో ఉండాలి'' అని జవాబిచ్చారు.

శ్రీ వి. కె. రామస్వామి మృతి

న్యూఢిల్లీ, అక్టోబరు 18: కేంద్ర అటవీ శాఖ ప్రధాన పదవిలోనున్న శ్రీ వి. కె. రామస్వామి నేడు తెల్లవారుజామున యిచ్చట నిధనించారు.

ఆయన ప్రపంచిక సంఘం మాజీ ఉపాధ్యక్షుడు సర్జీయు వి. కే. కృష్ణమూర్తి పుత్రుడు. ఆయన అవివాహితుడు.

వేతనాల సవరణ శీఘ్రంగా జరగాలి

ప్రాథమిక ఉపాధ్యాయ సంఘ అధ్యక్షుని విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 18 : అతి స్వల్పవేతనాల స్కేళ్ళవలన ప్రాథమిక ఉపాధ్యాయులలో కలగిన అసంతృప్తిని గుర్తించి తగిన ఉపశమన చర్యలు గైకొనవలసిందనీ, లేనిపక్షంలో ఉపాధ్యాయుల ఆందోళన కొనసాగి తత్ఫలితంగా విద్యార్థులు దెబ్బతింటారనీ, ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు శ్రీ కె. జనార్దనరావు మొన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

కొఠారీ కమిషన్ సిఫార్సు ప్రకారం ప్రతి 5 సంవత్సరాల కోసారి జీతాలు సవరించాలని వుందనీ, అలాకాక 1970 ఏప్రిల్‌లో రెండవ పర్యాయం వేతనాల స్కేళ్ళు సవరించటం జరగాలనీ, కాని మొదటిసారి సవరణ కూడా ఇంతవరకు జరుగలేదనీ శ్రీ జనార్దనరావు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

కొత్త స్కేళ్ళలో జీతాల నిర్ధారణకు కొఠారీ కమిషన్ వీ సూత్రాన్ని నిర్దేశించటం జరుగలేదనీ, కళాశాలల ఉపాధ్యాయులకు విశ్వవిద్యాలయాల గ్రాంట్ల సంఘం (యు. జి. సి.) కొత్త స్కేళ్ళలో వేతనాల నిర్ధారణకు స్పష్టమైన ప్రతిపాదన చేసిందనీ, కళాశాలల అధ్యాపకులకు ఆ ప్రయోజనం లభించటం కూడా జరిగిందనీ ఆయన అన్నారు.

విద్యకై జరిగిన ఖర్చు 1968—69 లో జాతీయాదాయంలో 2.79 శాతం,—1969—70 లో 3.06 శాతం మాత్రమే అనీ, ఈ పంచవర్షంలోనే కనీసం 4.5 శాతం విద్యకు ఖర్చుచేయవలసి వుండగా యీ స్వల్పభాగం ఖర్చుచేయటంవలన లక్ష్యం సిద్ధించదనీ ఆయన అన్నారు.

భారతదేశంలో విద్యారంగంలో చెప్పదగిన పురోభివృద్ధి జరుగుటకు నాల్గవ ప్రణాళికలోనే 6 శాతం జాతీయ ఆదాయం ఖర్చుచేయవలసి వుంటుందని శ్రీ జనార్దనరావు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

గుమ్మడి రామస్వామి నిరాహారదీక్ష

హైదరాబాద్, అక్టోబర్ 18 : జవహర్ లాల్ స్మారక హరిజన హాస్టల్ల నిర్మాణానికి స్థలం కోరుతూ కాచిగూడాలో శ్రీ గుమ్మడి రామస్వామి (75) నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభించారు.

దౌర్జన్య ధోరణి నివారణావశ్యకత

జయప్రకాశ్ ప్రభృతుల గట్టి విజ్ఞప్తి

బెంగుళూరు, అక్టోబరు 18:

దేశ ప్రజలలో పెచ్చుపెరిగిపోతున్న దౌర్జన్యపద్ధతుల ధోరణిని అరికట్టవలసిన అవసరం ఎంతో వున్నదని నేడు యిచ్చట ప్రారంభమైన 20 వ అనువ్రత్ వార్షికోత్సవ వేళంలో ప్రసంగించిన పలువురు వక్తలు గట్టిగా విజ్ఞప్తి చేశారు.

సమావేశానికి సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ అధ్యక్షత వహించారు.

దౌర్జన్య పద్ధతులవలనే సమాజంలో కొన్నిరంగాలు జరుపుతున్న ఆక్రమణాలు అరికట్టవచ్చునని అనేక రాజకీయ పార్టీలుగట్టిగా నమ్ముతున్నారని శ్రీ జయప్రకాశ్ తమ ప్రసంగంలో అన్నారు. ఇటీవల తాము సందర్శించిన బెంగాల్‌లో వివిధ పార్టీల నాయకులతో గర్వించినప్పుడు మూడు పార్టీలు తప్ప మిగిలిన అన్ని పార్టీలు సమాజాన్ని మార్చటానికి దౌర్జన్యపద్ధతులలోనే విశ్వాసం వున్నట్లు తమతో చెప్పినట్లు శ్రీ జయప్రకాశ్ అన్నారు.

మల్లికార్జున్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 18 : ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న తెలంగాణా విద్యార్థి కార్యాచరణ సంఘం అధ్యక్షుడు శ్రీ మల్లికార్జున్ 13 పౌండు బరువు తగ్గారు. నాడి కొంచెం తగ్గుదలగా ఉంది. నేటికి దీక్ష 9వ రోజు.

సికింద్రాబాద్‌లో నేడు ఎట్టి హింసాత్మక సంఘటనలు జరుగలేదు.

నారాయణగూడా వెంకటరామిరెడ్డి విగ్రహం వద్ద ప్రత్యేక తెలంగాణాను కోరుతూ కుమారి రమాదేవి (15) నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభించింది. మేయర్ ఎస్. లక్ష్మీనారాయణ నిమ్మరసం ఇచ్చగా ఆమె దీక్ష ప్రారంభించారు. పలువురు సమితి నాయకులు దీక్ష ప్రారంభం సమయంలో అక్కడకు హాజరయినారు.

పెద ముస్లింలపై ఆగ్రహం తగదు

హిందువులకు బాద్షాఖాన్ విజ్ఞప్తి: దేశ విభజనకు నాయకులే బాధ్యులని వెల్లడి

అహ్మదాబాద్, అక్టోబర్ 18 : దేశ విభజన జరిగినందుకు పేద ముస్లింలపై ఆగ్రహించవద్దని ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్ హిందూవులను నేడు కోరారు.

దేశ విభజనకు బాధ్యులైనవారు వేరే ఉన్నారు కాని ఈ పేద ముస్లింలు మాత్రం కాదు. విభాగికి ఇది బ్రిటిషువారు చేసిన పని. హిందువులు, ముస్లింలు సఖ్యతగా ఉంటే తమను ఎవరూ ఖాతరు చేయరని వారు భావించారు అనికూడా ఆయన ఈ ఉదయం గుజరాత్ విద్యాపీఠంలో స్నాతకోత్సవం చేస్తూ అన్నారు.

దేశ విభజనకు బాధ్యులు "నాయకులే" కాని, హిందూ, ముస్లిం సమాజాలలోని పేద జనులు కాదని బాద్షాఖాన్ వివరించారు.

విభజనకు నిజంగా కారకులైనవారు అధిక

వాషింగ్టన్ చర్చలపట్ల భారత్, అమెరికా అధికార్ల సంతృప్తి

ఉభయదేశాల స్నేహం పటిష్టం కాగలదని ఆశాభావం : సంయుక్త ప్రకటన

వాషింగ్టన్, అక్టోబర్ 18:

భారత్, అమెరికా అధికారులు రెండు రోజులపాటు ఇక్కడ జరిపిన సంభాషణలపట్ల సంతృప్తి చెందారు. రెండు దేశాల మధ్య మైత్రి పటిష్టమైనట్లు వీరు భావించారు.

ఏ రకాలైన సంభాషణలు జరుపుటం ద్వారా రెండు దేశాల మధ్య అపనమ్మకాలు తొలగుతుందని మైత్రిపటిష్టం కావడానికి తోడ్పడగలదని ఇరుదేశాల అధికారులు భావించారు.

నెహ్రూ ప్రారంభించిన సంభాషణలు నేడు ముగిసినవి. ఈ అధికారులు రెండుసార్లు సమావేశమైనారు.

ఈసంభాషణలలో దక్షిణాసియా సమస్యలు, భారత్—పాకిస్తాన్ సంబంధాలు, పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధాల సరఫరా, పశ్చిమాసియా మొదలైన సమస్యలు చర్చించినట్లు తెలిసింది.

ఆయుధాల సరఫరా సమస్యపై అమెరికన్లు ఇంకా నిర్ణయానికి రాలేదన్న అభిప్రాయంలోని భారత ప్రతినిధివర్గం స్వదేశానికి తిరిగి వెడుతున్నదని పేర్కొనబడింది.

భారత ప్రతినిధి వర్గానికి వాయువ్యాన్ని వహించిన సహాయకార్యదర్శి శ్రీ టి. ఎన్. కౌల్ నిన్న సాయంత్రం అమెరికా ఆర్థికమంత్రి శ్రీ హెన్రీ కిసింగర్‌ను కలుసుకుని సంభాషణలు జరిపారు.

రెండు ప్రతినిధివర్గాల చర్చల అనంతరం సంయుక్త ప్రకటన వెలువడింది. పరస్పర స్నేహ, సహకారాల పూర్వక వాతావరణంలో జరిగాయని అంతర్జాతీయ సమస్యలను గురించి రెండు దేశాలకు ప్రయోజనకరమైన ద్వైపాక్షిక సమస్యలను గురించి పరస్పరం అభిప్రాయాలు తెలుపుకున్నారని ఈ ప్రకటనలో పేర్కొనబడింది.

అనేక సంవత్సరాలుగా రెండు దేశాల మధ్య గల సంబంధాల ప్రాతిపదికపై నున్నదిగా గల మైత్రి పురోద్ధాటించగలదని సంయుక్త ప్రకటనలో తెలిపారు.

ప్రపంచంలో ఉద్రిక్త స్థితి నెలకొన్న ప్రాంతాలను గురించి చర్చలు జరిపారు. ఈ ప్రాంతాలలో శాంతి స్థాపనకు కలిగిన పరిస్థితులను గురించి పరిశీలించారు. అంతర్జాతీయ సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని రెండు దేశాల అధికారులు అంగీకరించారు.

ఉత్తర వియత్నామ్‌తోపాటు స్థానాలలో దక్షిణ సంబంధాలు నెలకొల్పుకోవాలనిఅలో చిక్కున్న విషయాన్ని భారత ప్రతినిధివర్గం అమెరికా అధికారులకు తెలియజేసింది. అని ఈ విషయంలో ఇంకా నిర్ణయానికి రాలేదని భారత్ తెలిపింది.

ఆసియాలో ముఖ్యంగా వియత్నామ్ యుద్ధం అనంతరం వుండే పరిస్థితిపట్ల కూడా ఈ సమస్యను పరిశీలిస్తున్నామని భారతీయ అధికారులు చెప్పారు.

కాశ్మీర్ వివాదంలో మధ్యవర్తిత్వం నెరపాలన్న ఉద్దేశం తనకు లేదని అమెరికా భారత్‌కు పునరుద్ఘాటించింది.

భారత్, పాకిస్తాన్‌లు తమ మధ్యగల వివాదాలను బయట వారి జోక్యం లేకుండా సంప్రతింపుల ద్వారా పరిష్కరించుకోవాలని అమెరికా అధికారులు భారత అధికారులతో స్పష్టంగా చెప్పారు.

సఫలు సమావేశాలు

శ్రీ త్యాగరాజ సంగీత కళాసమితి, విజయవాడ వార్షికోత్సవం నైనుమిల్లర్సు హాలులో 20, 21, 22 తేదీలలో జరుగుతాయి. 20వ తేదీ ఉదయం సుప్రసిద్ధ నామార్చన, పంచరత్నగానం, త్యాగరాజ చరిత్ర హరికథ సాయంత్రం ఆంధ్రప్రదేశ్ మంత్రి శ్రీ అనగాని భగవంతరావు అధ్యక్షతన వార్షికోత్సవ కార్యక్రమం ప్రారంభమవుతుంది.

20వ తేదీ సాయంత్రం శ్రీ ఎం.ఎస్. బాలసుబ్రహ్మణ్యశర్మ (రాజమండ్రి) గాత్ర కచేరి జరుగుతుంది. 21వ తేదీ సాయంత్రం శ్రీ ఆంధ్ర అర్టిస్ట్స్ అసోసియేషన్ (తెనాలి) వారి శ్రీ కృష్ణ రాయబారం నాటకం శ్రీ జంధ్యాల వారాయణమూర్తి అధ్యక్షతన ప్రదర్శింపబడుతుంది. 22వ తేదీ చిట్టిబాబు (పుదాసు) వీణకచేరి శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రికి సన్మానం జరుగుతుంది.

కాంగ్రెసులో బలాబలాల పరీక్ష ప్రస్తుతం లేదు

—శ్రీ నిజలింగప్ప అభిప్రాయం

బెంగుళూరు, అక్టోబర్ 18: ఎన్నికల సంబంధ సమావేశంలోనైనా అంతర్గతంగానైనా కాంగ్రెసులో బలాబలాల పరీక్షలు జరుగుతుందని తాము భావించడం లేదని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ యస్. నిజలింగప్ప నేడిక్కడ ప్రకటించారు.

బెంగుళూరులో రాష్ట్ర ఎన్నికలలో మాట్లాడుతూ బలాబలాల నిర్ధారణకురించి మాట్లాడటం కవాలని చేసే ప్రయోగం మాత్రమేనని అన్నారు. అలాగే సవిత సమస్యలు పరిశీలించుటకు కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశం పార్లమెంటు సమావేశానికి ముందు జరుగనున్నదని ఆయన అన్నారు.

పార్లమెంటరీ పార్టీ సమావేశానికి అధ్యక్షత వహిస్తారా ? అని అడిగ్గా ఆహ్వానించబడితే వెళతారు కదలను అని పేర్కొన్నారు. ఎవరు వారు సమావేశం నిర్వహించేసి వీరిపట్ల "ఆత్మ రక్షణతో" మాత్రమే (స్వయంగా

(మిగతా 2 వ పేజీలో)

ఎ. ఐ. సి. సి కి రిక్విజిషన్

కొత్త అధ్యక్షుని ఎన్నిక విషయమై

రాయ్‌పూర్, అక్టోబర్ 18 : ఈ సంవత్సరాంతంలోగా పార్టీ కొత్త అధ్యక్షుని ఎన్నుకోవడానికి ఎ.ఐ.సి.సి. సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ ఒక రిక్విజిషను నోటీసును నవంబర్ ఒకట ఏ లేదీన సమావేశపరచాల్సిన కాంగ్రెసు కార్యవర్గానికి సమర్పించడం జరుగుతుంది.

కేంద్ర హోం శాఖ సహాయమంత్రి శ్రీ విద్యాచరణ్ శుక్ల నేడు ఈ విషయాన్ని తెలియజేశారు. 22 రాష్ట్రాలలో సంతకాల సేకరణ జరుగుతోందన్నారు.

మినీ ఫ్రంట్ ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

పైన లభించే స్థానిక చర్యల ప్రారంభం కుటని ఈ ప్రకటన పేర్కొంటోంది. ఈ వ్యాపారాన్ని నెలకొల్పడానికి అవసరమైన పెట్టుబడులు, యంత్రాలు యాజమాన్యంతో కృషిచేయడం, దాని మార్కెటింగ్ నిరంతరాయంగా, లాభకరమైన రీతిలో నడపడం ఈ కృషి ప్రధానోద్దేశమని ప్రకటన పేర్కొన్నది.

ముఖ్యమంత్రితో కూడా సభ్యత్వంగల వ్యవసాయదారు సమస్యలు సంఘం ఉపసంఘం రూపొందించిన అనేక నిర్ణయాలు అమలు జరపాలి. ప్రజల సమస్యలు ఏ కొలమేరకైనా పాటించగల్గితే పరిస్థితి పరిశీలనాడే నిజమైన గాంధీజయంతి జరుగుతుంది కేంద్ర ఆరోగ్య శాఖ సహాయమంత్రి శ్రీ బి. యస్. మూర్తి రాజాలలోని గాంధీజయంతి వార్షికోత్సవ సభలో ఉద్ఘాటించారు.

శ్రీ మూర్తి తన సహచరులు కొందరితో చురుకా గాంధీజీ యువకుడని, ఆయన తన సొంత సిద్ధాంతాలు ద్వారా దూరదృష్టి సంపాదించాడని గొప్పగా చెప్పవలసి వచ్చింది, గడిచిన 21 సంవత్సరాలలో ఆయన సిద్ధాంతములలో ఏ కొన్నిటినైనా అమలు జరుపలేకపోయారు. గాంధీజీ ఆశించిన సర్వజన సౌభ్రాతృత్వము, సమానత్వము, ధర్మపర్యవసానము సిద్ధాంతము మృగ్యమై మరుపేద సంతత సేవత్వం లలో గరిలో లగ్నమవుతూనే ఉన్నాడు. ఈ పేదప్రజలకు బ్రహ్మాండగా తెలుగు జాలుపడేస్తే ఈ దేశం గతి ఏమిటి ? అట్టి పరిస్థితి ఉత్పన్నమే గాంధీజీ అవుతుంది. అందుకు కారణం పేదప్రజలకు మీ కొంత ధ్యానా సంపదే వారిని నిర్బంధిస్తుంది. గాంధీజీ అలుముల ఏదో ఒక అడుగునైనా అమలు జరపాలి భవిష్యత్తులో కృషి చేయాలి. అందరు దేశ సేవకులు సమాజ సేవకులు కావాలి. వ్యవసాయ కార్మికులు సమాజ సేవకులు కావాలి. అప్పుడు సమాజ సేవకులు అమలు జరుపుటకు అడుగు కట్టాలని కూడా శ్రీ మూర్తి అన్నారు.

ప్రజాప్రతినిధులు ప్రజాప్రతినిధులు సమాజ సేవకులు అయినట్లయితే అప్పుడు గాంధీ జయంతి ఉత్సవాలు అనేవి సార్థకమైన రోజులు అవుతాయి. ప్రభుత్వపు పోలీసులు లంచగొండితనం కూడా మారి పోలీసు వ్యవస్థ ప్రజల సహకారం అనేది కలిగి ఉండాలి. ఇదివరకు ఇదివరకు ఇదివరకు

గంటల పంచాంగం

శ్రీ సౌమ్యనామ సం. ఆశ్వయుజ శు. పక్షం:

1969 సం. అక్టోబర్ 19 ఆదివారం తిథి: పంచమి: రా.10.53, శ్రవణం:రా.3 20, వర్జ్యం: సా. 8.26 మొదలు 9.57 వరకు.

1969 సం. అక్టోబరు 20 సోమవారం తిథి: షష్ఠి: రా 8 54, ధనిష్ఠ: రా. 2.06, వ. ఉ. 7.03 మొదలు 8.39 వరకు.

ఆంధ్రపత్రిక

ఇతరులేయివి యొవరించిన
జనవరి యుత్సవియము తన మనంబునకును ఉ
నొకొలను నవి సేయుటనికి
పరాయణమౌ పరమధర్మ పథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీసౌమ్యనామ సం. ఆశ్వయుజ శు. పక్షం:
ఆదివారం

కేరళలో సంక్షోభం

—:o:—

కేరళలో ఫ్రంటులో సంక్షోభం తీవ్రమైపోయింది. శ్రీ నంబూద్రిపాద్ 31 నెలల క్రిందట ఏర్పాటుచేసిన మంత్రి వర్గం నుంచి ఏడుగురు మంత్రులు రాజీనామా ఇచ్చారు. వీరిలో ఆరుగురు మంత్రులు ఒక పద్ధతిగా, ఇంకో మంత్రి ఇంకో పద్ధతిగా రాజీనామా లేఖలను ముఖ్య మంత్రికి పంపించడం జరిగింది.

కేరళలో ఈ రకమైన పరిస్థితి ఏర్పడుతుందని చాలా కాలంగా అనిపిస్తూనే వస్తున్నది. అందుకు కారణాలకోసం లోతుకు పోనవసరం లేదు. ఈ ఫ్రంట్ ఏర్పాటువద్దతిలోనే ఆ వైరుధ్యం ఇమిడివుంది. ఈ ఫ్రంట్ లో వున్న ప్రధాన పక్షాలలో సిద్ధాంతి సామ్యం గాని, ఆశయ సామ్యం గాని లేదు. అటువంటిది ఏమన్న వుంటే, అది కాంగ్రెసు వ్యతిరేకత ఒక్కటే. నిజం చూస్తే, 1967 ఎన్నికలలో ఆ రాష్ట్రంలో కాంగ్రెసుకు పట్టిన స్థితిని గమనిస్తే, ఈ రకమైన వ్యతిరేకతగూడా అనవసరం అని తోస్తుంది. కాని ఈ ఫ్రంటులు అన్నవి ఎక్కడ ఏ రకంగా ఏర్పడినా, వారికి ఈ కాంగ్రెసు వ్యతిరేకత అన్నది ఒక రాజకీయ తత్వంగా పెంపొందింపబడుతూ, పోషింపబడుతూ వస్తున్నది.

ఇప్పుడు కేరళలో సంభవించిన సంక్షోభానికి ఎవరిబాధ్యత వారు చెప్పుకోవచ్చు. కాని వస్తు స్థితిని బట్టి ఈ వ్యవహారాన్ని పరిశీలిస్తే, ఇటువంటి ఫ్రంటులు పనిచేయవని, వానిలో ఉండే వైరుధ్యమే వానిని కృంగదీస్తుందని స్పష్టపడుతుంది. ఈ పార్టీలలో ఎవరు పాలిసీ వైఖరి వహిస్తున్నారు, ఎవరు వహించడంలేదు అన్నది అసలు సమస్య కాదు. అసలు సమస్య ఒక్కటే. సామ్యసిద్ధాంతాలు, ఆశయాలు లేని పక్షాలు ఒక ఫ్రంట్ గా ఏర్పడ్డంలో ప్రయోజనం ఉన్నదా అన్నదే సమస్య. ఉండదు అని ఇప్పుడు తేలిపోయింది. అసలు కమ్యూనిస్టులతో కట్టబడే ఫ్రంటుల చరిత్ర సంగతి తెలిసినవారు ఎవరూ గూడా ఈ ఫ్రంట్ల భవితవ్యాన్ని గురించి పెద్ద ఆశ ఏమీ పెట్టుకోరు.

ఎందుచేతనంటే; ఈ ఫ్రంట్ ఒక ప్రత్యేక కార్యక్రమం అమలుకు ఏర్పడినట్లు కనిపిస్తున్నా, అసలు జరిగేది ఏమిటో ఇటీవలి కేరళ చరిత్ర, ఇటీవలి పశ్చిమ బెంగాల్ చరిత్ర తెలుపుతూనే ఉన్నాయి. ఇవి పైకి ఫ్రంటులే గాని, లోపల వానిలో అంతర్యుద్ధం సాగుతూ ఉంటుంది. పశ్చిమ బెంగాల్‌లో ఈ అంతర్యుద్ధం ఫ్రంట్ పార్టీల మధ్య సంఘర్షణల రూపంలోనూ, కేరళలో అలోచనల యుద్ధం గాను బాపిలిల్లింది. ఈ స్థితిలో కూడా ఇంకా ఫ్రంట్ ఉన్నది అనుకోవడం; అది పని చేస్తుంది అనుకోవడం, అది రాజకీయం ఏమోగాని వస్తుస్థితి నూత్రం కాదు.

తక్కిన విషయాలు ఎట్లా ఉన్నా, ఇప్పుడు మన దేశంలో మార్క్సిస్టు కమ్యూనిస్టులకు కిట్టబడిన ఫ్రంట్ లలో ఒక ప్రధాన ప్రతిబంధకం ఎదురై కనిపిస్తున్నది. ఆ ఫ్రంట్ గా కలిసిన పార్టీలలో మార్క్సిస్టు కమ్యూనిస్టుల పార్టీ పెద్దదిగా ఉంటూ ఉన్నందువల్ల, ఆ పార్టీ నాయకులు ఒక విధమైన "బడాభాయీ" తత్వాన్ని అవలంబించి వ్యవహరించడం గోదరం అవుతున్నది. ఇప్పటి సమానత్వ సిద్ధాంతం పోయి, పాలిసీ సిద్ధాంతం ఏర్పడి, తమ్ము కాదన్న వారంతా ఏదో మహాపాపం చేస్తున్నారన్నంత అభిప్రాయ ప్రపంచాన్ని సృష్టించాలని ఈ పార్టీ పెద్దలు తాపత్రయ పడుతూ ఉండటం కూడా కనిపిస్తున్నది. ఈ పద్ధతిలోనే ఈ ఫ్రంటులు జెబ్బతినే కారణం ఏర్పడి ఉంది.

ఇప్పుడు కేరళలో యిదే జరిగిం దనిపిస్తుంది. ఈ స్థితిలో ఆ ఫ్రంట్ ఎట్లా నిలుస్తుంది? కాని ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ అభిప్రాయం వేరుగా వున్నట్లు వుంది. అందుకే అయిన ఈ "చిన్న ఫ్రంట్" పార్టీలను తమ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానాన్ని తీసుకురావలసిందిగా సవాలు చేశారు. అంతేగాక "రాజకీయ వాస్తవికతలను పరిశీలించి చూచినప్పుడు, ఎప్పుడో ఒకప్పుడు కాంగ్రెసేతరమైన యునైటెడ్ ఫ్రంట్‌కు ప్రాణం పోయవలసి వుంటుంది" అని కూడా ఆయన అన్నారు.

ఈ రెండు రకాల అభిప్రాయాల వెనుక వున్న ఆలోచనా పద్ధతి ఏమో ఎవరికి వారే ఆలోచించుకోవచ్చు. కాని దేశంలో ప్రజాస్వామ్య ధర్మాన్ని ఆమోదించి వ్యవహరించే ఎత్తులు మాత్రం ఒక విషయాన్ని రానురానుప్పష్టంగా గ్రహిస్తున్న ధోరణి ఇప్పుడు గోచరం అవుతున్నది. కమ్యూనిస్టులతో ఫ్రంట్‌లు కడితే, అది ప్రయోజనకారి కాదని, అందువల్ల మేలు ఏమీ జరగదని ఈ పార్టీలు అర్థం చేసుకొంటున్నాయా అనిపిస్తున్నది. అందుకు ఈ కేరళ సంక్షోభం ఒక సూచన. అయితే అది అందరూ హర్షింపదగిన విషయమే అని చెప్పవలసి వుంది.

—:o:—

పంచన్ లామా జాడ తెలియదు

ఢిల్లీలో అధికార ప్రతినిధి ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబర్ 18: చైనా నుంచి తప్పించుకుని పోయిన పంచన్‌లామా జాడ భారత ప్రభుత్వానికి తెలియరాలేదని అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

మొరాక్కో, మొర్దాన్‌నుంచి ప్రతినిధులను ఉపసంహరించుకోనాలని భారత్ గైకొన్న నిర్ణయంవల్ల మొరాక్కో, మొర్దాన్ పైభాగ ఏమిటో ఇంకా తెలియలేదని కూడా ఆయన చెప్పారు.

పశ్చిమగోదావరి రాజకీయ బాధితులకు భూములు

మంత్రి శ్రీ తిమ్మారెడ్డి పరిష్కారం

ఏలూరు, అక్టోబరు 18: ప. గోదావరి జిల్లాలోని రాజకీయ బాధితులకు భూములు పంపిణీ విషయమై వారి సమస్యలు చర్చించేందుకు నిమిత్తమై ఆంధ్రప్రదేశ్ రెవిన్యూమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారు 13వ తేదీ ఉదయం లుక్కుడి జిల్లాపరిషత్తు కార్యాలయంలో రాజకీయ బాధితులు, జిల్లా రెవిన్యూ అధికారుల సంయుక్త సమావేశం జరిపారు. సమావేశానికి జిల్లా కాంగ్రెసు అధ్యక్ష కార్యదర్శులు శ్రీ పి.హెచ్. వెంకట్రామరాజు, గుదిమెళ్ల గణపతిరాజు, శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ, శ్రీ ముదిగొండ జగన్నాథశాస్త్రి, శ్రీ మారి వెంకటనారాయణ, శ్రీ కొండముది రామిరెడ్డి, శ్రీ గడ్డె విష్ణుమూర్తి, శ్రీ సన్నపనేని సత్యనారాయణమూర్తి, శ్రీ చింతపాటి మూర్తిరాజు, శ్రీ గొట్టుముక్కల రామచంద్రరాజు జిల్లాకలెక్టరు శ్రీ కె. సుబ్రహ్మణ్యం ఏలూరు, కొవ్వూరు, నరసాపురం తణుకు, భీమవరం రెవిన్యూ డివిజనలు ఆఫీసర్లు, అన్ని తాలూకాల తహసీలుదారులు, గోదావరి పెస్టిసైడ్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఆసిస్టెంటు యింజనీరు జిల్లా అంతటి నుండి రాజకీయ బాధితులూ పాల్గొనియున్నారు. మంత్రిగారు రాజకీయ బాధితుల అర్జీలను తీసికొని, వానిలో చాలవానికి అధికారుల సంప్రతింపులతో పరిష్కారం చేశారు. ఇంకనూ భూమి అసలే లేనివని వారికి, లుదివరకు కొంత మాత్రమే లివ్వబడి కురదలా లివ్వవలసిన వారికి, లుదివరలో భూమి లివ్వబడి, ఆ భూమి పనికిమాలిన దగుటవలన మంచిభూమి కావలెనని దరఖాస్తు చేసినవారికి కొత్తగా రాజకీయ బాధితుల జాబితాలో చేర్చుకొనబడేవారికి, పెదవేగిలో ఒక ఖండం భూమిని పంచి లివ్వవలసిందిగా స్థానిక నాయకులు చేసిన సూచనను మంత్రిగారంగీకరించి ఆ ప్రకారం చేయవలసిందని కలెక్టరును ఆదేశించారు. ఎవరైనా లుదివరలో లివ్వబడిన భూమి అక్కరలేదని కొత్తభూమి కోరేవారి కోర్కెలన్నీ ఆమోదించారు.

భారతసేవలో లుదివరకు పనిచేసినవారు భూములు నిమిత్తమై చేసిన దరఖాస్తుల విషయంలో కూడా వారందరు ఏదో ఒక భూభాగాన్ని ఎన్నుకొని దానికి దరఖాస్తుచేస్తే, వారి మంజూరు కాబడుతుందని మంత్రి తెలిపారికి

శ్రీ తంగిరాల కృష్ణానందలిల్క్, ప్రభుత్వంవారు గాంధితత్వజయంత్యుత్సవ సందర్భంలో ఘోరమైన నేరాలు చేసిన కైదీలకు శిక్షలను మాఫీ చేసినప్పుడు పంటపండించిన నేరానికి రైతులపై విధింపబడిన పెనాల్టీలు కూడా పూర్తిగా రద్దుచేయుట సమంజసమని విన్నవించారు. తరువాత జమీందారీలు రద్దు చేసి, ఆ గ్రామములు రీసెటిల్మెంటు చేసిన సందర్భాలలో ఆ గ్రామాల భూములపై విధింపబడిన శిస్తులు, అన్నివిధాలా ఆ భూములకే పోలిన ప్రక్కనున్న ప్రభుత్వ గ్రామాల భూములపై విధింపబడిన శిస్తులకన్నా చాలా హెచ్చుగా ఉన్నవని చెప్పారు. మంత్రిగారు జమీందారీ భూములకు శిస్తులు తక్కువగానున్నవిడల, వాని ప్రక్కనున్న పైత్రారీ భూముల శిస్తులస్థితికి హెచ్చింపబడేలా ప్రభుత్వ విధానంగాని, అంతకన్నా కూడా హెచ్చుచేయుట సబబు కాదేమోనని అభిప్రాయపడుచూ, ఆ విషయం ఆలోచిస్తామన్నారు. మొదలిచేటకు ఆరువిధములుగా పెనాల్టీలు విధింపబడునని బిల్లాకలెక్టరు వివరించారు. దానిపై మంత్రిగారి ఆరువిధముల పెనాల్టీలలో ఏవిధమంజసమైనవని, ఏవి సమంజసమంకానివి, ఏవి నామమాత్ర నియమోల్లంఘనమునకు విధింపబడేవి, అనే విషయములు పరిశీలించి తమకు నివేదిక పంపవలసిందిగా శ్రీ ఎం. చంద్రశేఖర్ గారిని కోరారు.

తరువాత మంత్రి ప. గోదావరి జిల్లాలో ఏ. టి. సి. షెడ్యూలులుగా డెల్టాభూములు విభజింపబడిన విధానములోని సాధక బాధకాలను గురించి అధికార్లతోనూ రైతులతోనూ చర్చించారు. శ్రీ మంత్రిగారు లుక్కుడి నుండి కృష్ణాజిల్లా వెళ్ళారు. స్వ.వి

—:o:—

భజరంగపురి హత్య విచారణ జరుపాలి

రాజమండ్రి జైన మహాసభ అభ్యర్థన

రాజమండ్రి, అక్టోబరు 18: రాజస్థాన్ అహోబిలగరంలోని జైన్‌దేవాలయం చోరీ, ఆ ప్రాంతంలోని 95 సం. వృద్ధుడైన శ్రీ బాబా భజరంగపురి హత్యపై ప్రభుత్వం పూర్తివిచారణ జరుపవలె రాజమండ్రిలో కూడా అక్టోబర్ 10 నుండి సత్యాగ్రహం ప్రారంభించుటకు, రాజస్థాన్‌కు వలసకార్మికులు పంపుటకు రాజమండ్రిలో ఆంధ్ర జైన మహాసభ అధ్యక్షుడు నవంబర్ 22 న జరిగిన సమావేశంలో నిర్ణయించబడింది. శ్రీ మారి తాత్ జీ, స్వామి అధ్యక్షత వహించారు. శ్రీ జి. అశోక్‌కుమార్ జైన్, వివరించారు. శ్రీ తులసిదాస్‌లాల్‌పై జగ్‌రాజ, [illegible] ప్రభృతులు పాల్గొన్నారు. (స్వ.వి)

—:o:—

టెలిఫోన్ సబ్ డివిజనల్ ఆఫీసరు కార్యాలయం మార్పు

విజయవాడ, అక్టోబర్ 18: టెలిఫోన్ శాఖ సబ్ డివిజనల్ ఆఫీసరు కార్యాలయం గవర్నరుపేటలోని డి. టి. రావు [illegible] నుండి [illegible] కోరుకొన్నారు. [illegible] రావు [illegible]

ఢిల్లీ సీమలో నష్టం

(1 వ పేజీ తరువాయి)

కూడా కొంచెం రైతులు భయపడుతున్నారు. రైతులు మార్కెటుకు, వ్యవసాయం [illegible] చేస్తున్నారు. [illegible] ఇవి వరకు మీ యిండ్లలోపలి వాలుకూడా లుప్పుడు మీ అభిప్రాయాలను గౌరవిస్తారు. కొన్ని వ్యవహారాల్లో అధికప్రయత్నం జరగడం వలన అత్యధికంగా బత్తిడివస్తుంది. ఉద్యోగంలో మీ కృషిని అధికారులు గుర్తించగలరు. తీర్థయాత్రలు చేస్తారు. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. విద్యార్థులు క్రమమీద సాధారణంగా కృతార్థులు కాగలరు.

19-10-1969 ఆదివారం

శక సం 1891 ఆశ్వయుజ మాసం—27

మేషం

ఈ దినం మీ కార్యక్రమాలు అనుకొన్నట్లుగా నెరవేరతాయి. ప్రయాణాలోచనలు చేస్తారు. బంధువుల వ్యవహారాల్లో మీ కృషి ఫలిస్తుంది. దైవకార్యాలు నెరవేరతాయి. అశ్వినీ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

వృషభం

ఇవ్వరకు మీకు ఆందోళన కలిగించిన వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది. రావలసిన డబ్బు సమయానికి అందగలదు. మీరేదో సాధారణంగా కృతార్థులు కాగలరు.

మిథునం

అన్ని వ్యవహారాల్లోను చికాకులు ఎర్పడతాయి. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ఆందోళనకు గురికాగలరు. అధిక వ్యయం జరుగుతుంది. పునర్వసూ నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కర్కాటకం

ఈ దినం మీ కార్యక్రమాలు అనుకొన్నట్లుగా నెరవేరతాయి. ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. పుష్యమీ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

సింహం

మీకు ఇష్టం లేకపోయినా, ఇతరుల వ్యవహారాల్లో జోక్యం చేసికోవలసివస్తుంది రాజకీయ వ్యవహారాల్లో చికాకులు ఏర్పడతాయి. దైవకార్యాలు నెరవేరతాయి. పుబ్బ నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం

కన్య

మీకు సమస్యలు అధిగమించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధించగలరు. సాహసముతో కూడిన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. వివాహ కాలక్షేపాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం బాగా ఉంటుంది. హస్త నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

తుల

ఈ దినం మీ కార్యక్రమాల్లో ఆదాయం కంటే ఆదాయం అధికంగా ఉంటుంది. ఆర్థిక వ్యవహారాల్లో మెరుగైన ఫలితాలు తగవు. స్త్రీరాస్తి వ్యవహారాలు బాగా ఉంటాయి విశాఖ నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

వృశ్చికం

వృత్తిలో అనుకూల వార్తలను వింటారు. ప్రయాణాలోచనలు చేస్తారు. కోర్టు వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. మిత్రులకు సహాయం చేయగలరు. అనూరాధ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

ధనుస్సు

సమయానికి ఏదో ఒక విధంగా డబ్బు చేతికి అందగలదు. సాహిత్య కళా రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. మూలానక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

మకరం

ఇవ్వరకు మీ కార్యక్రమాల్లో ఏర్పడిన అవరోధాలు తొలగిపోతాయి. బంధుమిత్రులను కలుసుకుంటారు. ఆరోగ్యం బాగా ఉంటుంది. వివాహ కాలక్షేపాల్లో పాల్గొంటారు. శ్రవణ నక్షత్రజాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

కుంభం

అన్నివ్యవహారాల్లోను చికాకులకు గురికాగలరు. సాహసముతో ఏ పని వ్యవహారాల్లో జోక్యంచేసికోవడం తగదు. అధిక వ్యయం జరుగుతుంది. ఇష్టకార్యాలు చేస్తారు. పూర్వాభాద్ర నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మీనం

ఈ దినం మీ కార్యక్రమాలు ప్రత్యాహకరంగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. మిత్రుల సహాయం లభిస్తుంది. నూతన విషయాలను తెలుసుకొంటారు. రేవతీ నక్షత్ర జాతకులుమాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

వి. వో



మద్యనిషేధం రద్దు 'అశనిపాతం'

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిర్ణయంపై డా॥ సుశీలా నయ్యర్ వ్యాఖ్యానం

హైదరాబాదు, అక్టోబరు 18: ఆంధ్ర ప్రాంతంలో మద్యనిషేధాన్ని రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన నిర్ణయం "అశనిపాతం" వంటిదని పార్లమెంటు సభ్యురాలు, అఖిలభారత మద్యనిషేధ మండలి అధ్యక్షురాలు అయిన డా. సుశీలానయ్యర్ నేడు అభివర్ణించారు.

"ఆంధ్రప్రదేశ్‌లో మద్యనిషేధానికి ముద్దుగా సత్యాగ్రహం నిర్వహించవలసిందని గోవా కాంగ్రెసు సమావేశంలో కోరిన శ్రీ బ్రహ్మానందరెడ్డియే మద్యనిషేధాన్ని రద్దు చేయాలని నిర్ణయించుకున్నారు" అని డా. నయ్యర్ ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

"ఈ మాట ఆంధ్ర అంతరాత్మ— పరిపాపస్పదమైన అంతరాత్మ— పని చేస్తోంది' అని ఆమె కచ్చగా అన్నారు.

మద్యనిషేధం రద్దు అయిన తరువాత రాష్ట్ర ప్రభుత్వానికి ఏటా ప్రతి రూపాయికి నాలుగింతలు వాడకందారు ఖర్చు చేయవలసి వస్తుందని డా. నయ్యర్ అన్నారు. మద్యనిషేధం మూలంగా ప్రభుత్వానికి రు. 10 కోట్ల ఆదాయం పోతే, ప్రజలకు రు. 40 కోట్ల మేరకు ప్రయోజనం కలుగుతుందన్నారు.

మద్యనిషేధం ఫలితంగా ప్రజలు వాడకం వస్తువులపై ఎక్కువ డబ్బు ఖర్చు చేయగలుగుతున్నారనీ, దానివల్ల ఉత్పత్తి పెరిగి ఉద్యోగావకాశాలు వృద్ధిచెంద గలవనీ డా. నయ్యర్ చెప్పారు. అయితే మద్యనిషేధాన్ని తొలగించడంవల్ల ఇదంతా దెబ్బతిని, అమ్మకం పన్ను ద్వారా వచ్చే ఆదాయం లగ్గి పోతుందని కూడా ఆమె చెప్పారు.

—:o:—

ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహాసభలు

విజయవాడలో నవంబరు 17, 18 తేదీలలో జరపటానికి నిశ్చయం

విజయవాడ, అక్టోబర్ 18 ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేదమెడికల్ ప్రాక్టీషనర్సు అసోసియేషన్ కార్యవర్గం ఇక్కడ సమావేశమై వార్షిక మహాసభలు ఇక్కడ నవంబరు 17, 18 తేదీలలో పెద్ద ఎత్తున జరిపించడానికి నిశ్చయించారు.

అందుకు తగిన అభ్యర్థన సంఘాన్ని ఏర్పరచడానికి అధ్యక్ష కార్యదర్శులకు, అధికారి మిస్తూ కార్యక్రమాన్ని రూపొందించటానికి ఈ నెల 26వ తేదీన సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

శ్రీ కవిరాజ మోహన్ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో ప్రభుత్వంలో అసోసియేషన్ సభ్యులు, ముఖ్య కార్యకర్తలు శ్రీయుతులు పుల్లావ బుల గౌరయ్యపంతులు (గుంటూరు), ఉరిటి లక్ష్మీనారాయణ (ఏలూరు) డా. చలసాని రామరాయ్(హైదరాబాద్), ఆకుల సర్వతాలునాయుడు (కొనిజర్ల) మొదలైనవారి మరణంపట్ల సంతాపం ప్రకటిస్తూ తీర్మానించారు.

విజయవాడలో పరిస్థితి

విజయవాడ, అక్టోబరు 18: ఇక్కడ 40 గంటల కాలం విధ్వంసంగా కుదిసిన పర్వం నిన్న మధ్యాహ్నంనుండి కొంత శాంతి నెలకొంటోంది. పట్టణంలోని రోడ్లు మీద నీరు చలవరకు తీసింది. పల్లపు ప్రాంతంలో వర్షించిన నీటి ప్రవాహం అగిపోయింది.

ఈ రోజు అంతగా వర్షం లేకపోయినా బస్సులు మాత్రం యథేచ్ఛగా ప్రయాణాలు సాగించటం లేదు. కొన్ని రూట్లలో వాగులు పొంగి రోడ్లకు అడ్డంగా ప్రవహిస్తున్న కారణంగా బస్సు నడకలు బంద్ చేయాల్సి వచ్చింది. కొన్ని ప్రాంతాలకు పరిమితంగా బస్సులు త్రిప్పుతున్నారు. రైళ్లు ప్రయాణికులే లేవా వాసలు భంగం కలిగించకపోయినా రైళ్ల రాకపోకలు మాత్రం సకాలంలో నడవటం లేదు. ఆలస్యంగా నడుస్తున్నాయి.

మంత్రుల కార్యక్రమాలు

నిన్న, లూలోజ యిక్కడ కార్యక్రమాల్లో పాల్గొనవలసిన యిద్దరు రాష్ట్ర మంత్రుల సభలు యీ వర్షం మూలంగా రద్దు చేయబడ్డాయి. కార్మికమంత్రి శ్రీ జి. వలీంద్రరెడ్డి విజయవాడనరిపాలిత్ప్రాంతాలవున్నాయిక్కడి నిర్వాహకులు వర్షం మూలంగా తగిన నిర్ణయం చేయ నికి అవకాశం లేనందువల్ల ఆయన కార్యక్రమం రద్దు చేసుకోవల్సి వచ్చింది.

రాష్ట్ర సంక్షేమ టూరిజం శాఖామంత్రి గౌరవార్థం యిక్కడ నిన్న, యీ రోజు నిర్వాహకులు చేసిన సభలు వర్షకారణం బాగా లేనందువల్ల గన్నవరం విమానాశ్రయంలో విమానం దిగ నానికి వీలు లేనందువల్ల ఆయన హైదరాబాద్‌నుండి విమాన ప్రయాణం రద్దు చేసుకోవల్సి వచ్చింది.

రద్దయిన బస్సులు

ఏలూరు పైపు బస్సులు విన్నవిటినుండి రద్దు చేయబడ్డాయి. ప్రతిరోజు ఈసరాన్గా 15 బస్సులు నడుస్తున్నాయి. అయితే ప్రయాణికుల సంఖ్యనుబట్టి ఈ ఉదయం నుండి గుడివాడ, హనుమాన్ జంక్షన్ మీదుగా పల్లెటూరి బస్సులు నడుపుతున్నారు. గన్నవరం, తేళ్ల ప్రోలు, కంకిపాడు రింగ్ రూటు బస్సులు రద్దుచేయబడ్డాయి.

భద్రాచలం తిరువూరు గన్నవరం బస్సులు పైలాలరం వద్ద వాగుమీద్దు రద్దుచేయబడ్డాయి. పైలాలరంవరకు మాత్రమే బస్సులు నడుస్తున్నాయి.

[illegible] పరం, తోట్ల వల్లూరు, లోయిమ్మార్ బస్సులు నడవటంలేదు. వాగులకు అడ్డుగా చెట్లు పడ్డాయి. తిరువూరు నిన్న వెళ్లిన బస్సు రాత్రి తిరిగి రాలేదు. ఆంధ్రప్రభ ఈ రోజు తిరుపతికి బస్సులు నడవలేదు.

హైదరాబాద్‌కు మాత్రం యిబ్బంది లేకుండా నడుస్తూనే వున్నాయి.

సినిమాబస్సుల పరిస్థితి

ఈ రెండు రోజులపాటు కురిసిన వర్షం వల్ల యిక్కడ సత్యనారాయణపురం చివరి ప్రాంతంలో రెండు సిటీ బస్సులు, పాల వ్యాను బురదలో కూరుకుపోయాయి.

రెండు సిటీ బస్సులు కొన్ని గంటలపాటు [illegible] పోయాయి. ట్రాక్టర్లు తెచ్చి [illegible] ప్రయత్నం జరుగుతోంది. పాల [illegible] ఉంది.

కృష్ణ ఏలూరు కాలువ

ఫిబ్రవరిలో మూసివేస్తే ఇబ్బందులు: మంత్రికి విజ్ఞప్తి

ఏలూరు, అక్టోబరు 18: కృష్ణా ఏలూరు కాలువ పనే ఫిబ్రవరి అఖరుకే మూసివేసి, పరమ్యుయులుచేయుసందర్భంలో పనిని విజయవాడ నూపరించేందుకు ఇంజనీరుగారు తెప్పవేయవని పురస్కరించుకొని, శ్రీ మారి వెంకటనారాయణ ఎం. ఎల్. సి., రెవిన్యూమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారితో కృష్ణాకాలువ ఫిబ్రవరి ఆఖరును కట్టివేస్తే కలగగల ఇబ్బందులను గురించి మనవిచేశారు. ఏలూరు ప్రజల మంచి నీటిసమస్యలు కృష్ణాకాలువమీదనే ఆధారపడి వున్నదనీ, ఏలూరు వాటర్ సప్లయి చెర్వులలో 1 నెలకు సరిపడే నీరుమాత్రం నిల్వవుంటేం దుకు వీలున్నదనీ, ఈ నిల్వను అతికష్టంమీద మరోనెల వాడుకోవచ్చునుగాని, అంతకుమించి కాలువమూసేస్తే ఏలూరు పౌరులకు దాహోదకములుండవనీ తెలిపారు. దానిమీద మంత్రిగారు కృష్ణా ఏలూరు కాలువ మార్చి నెలాఖరువరకూ నీరు పరపరా చేసేట్లు చూడగలమన్నారు. ఈ విషయమే శ్రీ వెంకటనారాయణగారు వ. గోదావరిజిల్లా, కృష్ణా కలెక్టర్లతో కూడా చెప్పారు.

గోదావరి - ఏలూరు కాలువ మూసివేత

గోదావరి—ఏలూరు కాలువ ఈ సంవత్సరం యథాప్రకారం ఏప్రిల్ నెలాఖరువరకూ తెరిచి ఉంచబడునని తెలుస్తోంది. ఈ విషయమై గోదావరి పెస్టిసైడ్స్ ఎగ్జిక్యూటివ్ యింజనీరుగారి వద్దకు గా, వారు గోదావరి ఏలూరు కాలువ చాలా పూడిపోయి నీరి కనిచేయడం లేదనీ, రైతులు ఈ సంవత్సరం తమ దాళ్వాసంట వడులకునేందుకు అంగీకరించే పక్షంలో 21 వ మైలువద్ద అడ్డు కట్టవేసి, పునరుద్ధరణ తాము చేయించగలమనీ, అలాచేస్తే తిరిగి కొన్ని సంవత్సరాల వరకు కాలువ బాగా పనిచేయగలదనీ అన్నారు.

మల్లికార్జున్ బృందపు 12 పౌరులు తొలగింపు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 18: నిన్నటికి ఎనిమిది రోజులుగా నిరవధిక నిరాహారదీక్ష జరుపుతున్న తెలంగాణా విద్యార్థి కార్యాచరణ సంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. మల్లికార్జున్ 12 పౌరుల బరువు కోల్పోయారు. ఆయన మూత్రంలో కీటోన్ కనిపించింది. రక్తపీడనం పెరిగింది.

ఉస్మానియా వైద్య కళాశాల మాజీ ప్రిన్సిపాల్ డా. బి. కె. నాయక్, డా. పరమేశ్వరన్ శ్రీ మల్లికార్జున్‌ను నిన్న పరీక్షించారు.

లేఖలు

పశ్చిమ గోదావరి జిల్లాలో మురుగు తాలువల మరమ్మతు

అర్య

ఈ మధ్య రేడియోలో పశ్చిమగోదావరి జిల్లాలో మురుగుతాలువలు పనిచేయుటకు కొరకు అన్నికాలువలు 1970 జనవరి 31 వ తారీఖున మూసివేయబడునని ప్రకటన చేసిరి. యీ ప్రకటన వంగతులు అనులు జరిగితే యీ సంవత్సరము వంతుచారిదాన్యా అన్ని ప్రాంతములలోని రైతులు చాలా కష్టములు పొందుదురు. మురుగుకాలువలు మరమ్మతు చేయకుక్కర లేదని రైతులు అనరు. అట్లు చేసినారని 1969 పేసంగి పెలవలలో అనగా ఏప్రిల్ మే నెలలో ప్రకటించినవిడల ఆ రైతులు సారవాంటకాలయములోనే రెండు కొద్దికాలపువంట వ్యవసాయము చేసుకునుటకు ప్రయత్నించెడివారు. అట్లా చేయకుండా అక్టోబరు నెలలో యీ నిర్ణయములు తీసుకొనుట రైతులకు చాలా ఆందోళన కలిగించుచున్నది. యిప్పటికైనను యీ సంగతి నిర్ధారణగా రెవిన్యూ అధికారులుకాని పి. డబ్ల్యు. డి. అధికారులుకాని ఏమీబదులు చెప్పలేక తేలువున్నారు. యిట్టి అనిశ్చయపరిస్థితి ఆశ్చర్యము కలిగించుచున్నది. ఏ కారణమువేతనయినను గవర్నమెంటువారు పైన ప్రకటించిన ప్రకారము ప్రవర్తించేడల యీ సంవత్సరములో దాళ్వా అన్ని రైతులకు ఎట్టి యిబ్బంది కలుగకుండా చూడవలసిన బాధ్యత శాసన సభ్యులదైనను గవర్నమెంటువారిదైన వున్నది. అట్లుగాకుండా గవర్నమెంటువారు దాళ్వాదారులుతమతంగా ప్రవర్తించిన ఎడల రైతులు వ్యాపకస్థితులకు వెళ్లవలసి వచ్చును. యీ సంగతిని గవర్నమెంటువారు గుర్తించి రైతులకు ఎట్టి నష్టములు కలుగకుండా చేసెదరని నమ్ముచున్నాను.

(పశ్చిమపురం) కె. ఎస్. పి. భూపతిరావు

భోగం మేళాలు

అర్య,

భోగం మేళాలు నిషేధము చట్టం చేయబడి చాలాకాలం అయినా కూడా ఇంతవరకు భోగంమేళాలు చేయుచునే యున్నారు. లోపమేమనగా భోగం మేళం చేయుచున్నప్పుడు సాంఘిక సంస్కరణ కార్యకర్తలు కోర్టులలో కేసులు పెట్టుకొనుట చేయవలసినట్లుగా చట్టములో యున్నది. ఈ భోగంమేళాల

BAZA
వాయిదాలలో అన్నిరకాల ఇండ్ల ఆర్టికిల్స్ కొరకు సంప్రదించండి
HIND AGENCIES (32) KOLHAPUR ROAD, DELHI-7

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సాతో
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స
అవసరములేదు!
DOL-327 TEL

అధిక శక్తికి...
లాక్టోవిటా
విటమిన్లు అధికముగా గల ఆహార పోషణము
LACTOVITA
A DELICIOUS FOOD BEVERAGE
VETALS INSTITUTE PRIVATE LTD
వేటల్స్ సీరిస్ ఇన్‌స్టిట్యూట్ ప్రైవేట్ లిమిటెడ్, మదరాసు-28

కాల్గేట్‌తో రోజంతా చెడ్డ శ్వాసను నిరోధించండి దంతక్షయాన్ని నివారించండి!
COLGATE DENTAL CREAM
అత్రిత్రి, రాత్రి శ్వాసను, దుష్ట దంతాల కోసం...
ప్రపంచంలోని ఏ ఒక్క ఇతరబ్రాండ్ పేస్టు కన్నా కాల్గేట్‌నే ఎక్కువ మంది వాడుతున్నారు
DC.G.39.TL

'ఒస్తాదు' రైసు హల్లరు
మా 'ఒస్తాదు' హల్లరుచే తయారుచేయబడే బియ్యం భుజించుటవలన మీ శరీరము నందలి పోషక పదార్థములు (విటమిన్లు) యెంతమాత్రం చెడిపోకుండుటయేగాక, మీ శిరస్సునందలి తెలుపుశిరోజములు నిగనిగలాడే నీలాలువలె నల్లగాతయారగును. ఇదిఅంతయు మా 'ఒస్తాదు' రైసు హల్లరు ప్రభావమే.
ఈ 'ఒస్తాదు' రైసు హల్లర్లు, వాటి విడిభాగములు గౌరవమగు ప్రతీ మిల్లు స్టోర్సు లోను లభించగలవు.
CHOPRA MACHINES CORPORATION
27-2C, STRAND ROAD
CALCUTTA-1.

రాష్ట్రవ్యాప్తంగా గాంధీ శతజయంతి

విజయవాడ సీతారాముపురం

విజయవాడ, సీతారాముపురంలో వేలాదిగా వచ్చిన గాంధీజీ శతజయంతి సందర్భంగా శ్రీ మూర్రాతి కొండలరావు జండా ప్రతిష్ఠాపన గావించారు. వేలాదిసేవాదళం సభ్యులు గాంధీజీ అడుగుజాడలలో పనిచేస్తామని శపథం తీసుకున్నారు.

శ్రీ కుంచెనంకటేశ్వరరావు బాలలకు మిఠాయిలుపంచిపెట్టారు. రాత్రి నాటకా ప్రదర్శన జరిగింది.

కిల్లూరు సమితి

గాంధీజీశతజయంతి సందర్భంగా కల్వార సమితి గ్రామాలలో ఉదయం ప్రభాతఫేరి జరిగింది. పారితుద్య కార్యక్రమం పాటించారు. జండా ప్రతిష్ఠాపనలు గావించారు. సమితి అధ్యక్షులు బి. సి. ఒ. శత జయంతి ప్రాముఖ్యతను వివరించారు. ప్రతిజ్ఞలు చేయించారు.

ఆదోని

ఆదోని కళాశాలలో మహాత్మాగాంధి శతజయంతి ఉత్సవాలు జరిగాయి. గాంధిజీపై గల పుస్తకాలు, చిత్రాలు, ప్రదర్శన, సినిమా ప్రదర్శన, శ్రమదానం, బీదలకు అన్నదానం ఏర్పాటు చేశారు.

జి. కొండూరు

విజయవాడ తాలూకా జి. కొండూరులో గాంధిజీ విజ్ఞాన సమాజ్య అధ్యర్యమున డా: రామచంద్రరావుచేతనుపందిరిమందిరమునకు ప్రారంభోత్సవం జరిగింది.

గాంధిజీ శతజయంతి రోజున గాంధిస్మారక మందిరమునకు శ్రీ దగ్గుపల్లి మధుసూదనరావు శంకుస్థాపన చేశారు.

బహిరంగసభకు గ్రామసర్పంచ్ శ్రీ కోటి రెడ్డి అధ్యక్షత వహించారు. తొలత సభ్యుడు శ్రీ చనుమోలు వెంకట్రావు, శ్రీ దగ్గుపల్లి మధుసూదనరావు, శ్రీ కె. అనంతరామయ్య, శ్రీ పి. బాలకృష్ణశాస్త్రి, శ్రీ ధారా సత్యనారాయణలు ప్రసంగించారు.

శ్రీ నేరెళ్లలక్ష్మణరావు ధ్వన్యనుకరణం చేశారు. శ్రీ జి. ఎస్. ఎస్. శర్మ ఏకపాత్రాభినయంగావించారు. శ్రీ జి. వి. డి. ప్రసాద్ ఏకపాత్రాభినయం గావించారు.

పరంగిల్

స్థానిక ఆంధ్రబాలికోన్నత పాఠశాలలో శ్రీ రామినిమృత్యుంజయలింగం అధ్యక్షతన గాంధి శతజయంతిఉత్సవాలు జరిగాయి. శ్రీ పటేశాలవీరభద్రయ్య ముఖ్య అతిథిగా విచ్చేశారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి రంగనాయకమ్మ శ్రీ జె. లక్ష్మీనారాయణలు ప్రసంగించారు.

తమ స్వార్జితముతో వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభంలోగా పాఠశాలకు భవనమును కట్టించి యివ్వగలమని శ్రీ పటేశాల వీరభద్రయ్య వాగ్దానం చేశారు.

శ్రీ వీరభద్రయ్య, శ్రీ మృత్యుంజయలింగంలు ప్రసంగించారు.

ఖిల్లపూరు

ప్రవసాంధ్ర రచయితల సంఘం వారు గాంధిశతజయంతి ఉత్సవాన్ని స్థానిక మళానీ పాఠశాల (గురజాడ పేట) లో జరిపారు.

సభకు శ్రీ ఎస్. రాజ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. డాక్టర్. జి. ఎస్. ఎస్. మూర్తి అధ్యక్షత వహించారు.

గాంధిశతజయంతి సావనీర్‌ను శ్రీ రాజ ఆవిష్కరించారు.

ముఖ్యఅతిథిగా శ్రీ రాజ, సభాధ్యక్షులు శ్రీ జి. ఎస్. ఎస్. మూర్తి, శ్రీయుతులు కె. ఎస్. శివగిరిరావు, బి. కె. మూర్తి, సి. హెచ్. నందికేశ్వరరావు, నవారా, బి. రామీజీ, బలరాంలు ప్రసంగించారు.

తెక్కలిలో

మహాత్ముని సత్యాహింసలు సర్వత్రా శిరోధార్యములని, క్రమశిక్షణ, సమయ పాలన నేటి విద్యార్థిలోకానికి, అనుసరణాపేక్షకములని గాంధి శతజయంత్యుత్సవ సందర్భమున తెక్కలి జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేయబడిన సభలో మాట్లాడుతూ సబ్ కలెక్టరు శ్రీ టి. మునివెంకటప్పు పేర్కొన్నారు.

ఇన్‌చార్జి ప్రిన్సిపల్ శ్రీ జి. జి. కృష్ణమూర్తి అతిథులకు స్వాగతం చెప్పారు.

రిటైర్డ్ తహశీల్దారు శ్రీ యు. తిరుపతిరావు సభకు అధ్యక్షత వహించారు.

డా: ఎం.వి. రామారావు, శ్రీ కోదండరావు, శ్రీ కవిటి ముఖలింగము, శ్రీ పానుమంతు అప్పలస్వామిలు ప్రసంగించారు.

ఆటలు, పక్షోత్సవపు పోటీలలో గెలుపొందిన వారికి శ్రీ యు. తిరుపతిరావు బహుమతి ప్రదానం చేశారు.

శ్రీ జి. జి. కృష్ణమూర్తి వందన సమర్పణ చేశారు.

పోలిశెట్టిపాడులో

మహాత్మా గాంధి శతజయంత్యుత్సవ సందర్భంగా తిరువూరు తాలూకా పోలిశెట్టిపాడులో జండా వందనము, గాంధి చిత్రపటావిష్కరణ, పూజ, జరిగాయి. గ్రామ పంచాయితీ అధ్యక్షులు శ్రీ అత్తులూరి బాబిరెడ్డి జండా ఎగరవేశారు. గాంధిచిత్రపటమునకు ఎడ్లబండిపై మేళ తాళములతోను, బాలబాలికల నినాదములతోను పూలగింపు జరిపారు. బహిరంగసభకు తిరువూరుతాలూకా ఖాదీ&విలేజ్ సమాజ ఉపాధ్యక్షులు శ్రీ వాడేపల్లి సుబ్బారావు అధ్యక్షత వహించారు. సభలో గాంధి జీవితము, గాంధి హితోపదేశములు, గాంధి సాధించిన విజయములు మున్నగు విషయములపై శ్రీ వాడేపల్లి సుబ్బారావు శ్రీ కొమ్మాలపాటి, శ్రీ యు.వి. మాధవరావు, శ్రీ యులపేని భాస్కరరావు ఉపన్యసించారు.

శ్రీ అత్తులూరి బాబిరెడ్డి వందన సమర్పణ చేశారు.

తిమ్మ సముద్రం

ఒంగోలుతాలూకా, తిమ్మసముద్రంలో గాంధిశతజయంతి ఉత్సవం జరిగింది. గ్రామ పంచాయితీ కార్యాలయంముందర రమణమతిరావు ఆధ్వర్యంలో జండా వందనము జరిగింది. ఈ గ్రామ పంచాయితీ సర్పంచ్ శ్రీ యుడ్డన భాస్కరరావు జండాను ఎగురవేశారు. పంచాయితీ వల్లిక్ హెల్త్ సిబ్బందికి యూనిఫారం యిచ్చారు.

గ్రామాభివృద్ధి సంఘ అధ్వర్యమున గ్రామ నాలుగు బజారులలో మహాత్మా గాంధి చిత్రపటముతో పూలగింపు జరిపారు. గ్రామ పంచాయితీ సభ్యులు గ్రామాభివృద్ధి సంఘ సంచాలకులు, పంచకవర్గ సభ్యులు రంగసీమలో, గాంధి రోడ్డును పరిశుభ్రము చేసేకార్యక్రమములో, మరియు గ్రామ పంచాయితీ చెరువులో క్లీనింగ్ పౌడరు కలుపు కార్యక్రమములో పాల్గొన్నారు.

బాలబాలికలకు మిఠాయిలు పంచిపెట్టారు. సాలుపల్లె హరిజనవాడలో బహిరంగసభ జరిగింది. ఈ బహిరంగసభలో శ్రీ ముద్దన భాస్కరరావు, శ్రీ ముద్దని వెంకటేశ్వర్లు, శ్రీ మువ్వల వెంకటేశ్వర్లు, శ్రీ బత్తుల రంగనాయకులు ప్రసంగించారు.

కొత్తరం

గాంధిజీ హరిజన సంఘము వారు గత 100 సం. లనుండి పెదమాలపల్లి యిని పిలువబడుచున్న పల్లెకు పూజ్య బాపూజీ శతజయంతి సందర్భమున "హరిపురము" అని నామకరణము చేశారు. అయితే పండలకు పైగా హరిజనులు మహాత్మాగాంధిజీ చిత్రపటమును మేళతాళాలతో, బాణసంచాల్పులతో పూలగేంచారు. బహిరంగ సభలో శ్రీ పదర్ల వెంకటేశ్వరరావు స్వాగతం చెప్పారు. శ్రీ లంకపల్లి వెంకట్రామయ్య, శ్రీ గొవ్వాడ నిరీక్షణరావు, శ్రీ నిమ్మగడ్డ శామ్యూల్ ప్రసంగించారు. శ్రీ చావరాల వెంకటసుబ్బారావు, శ్రీ కామూరి చినవెంకటదాసు, శ్రీ కామూరి వెంకటసుబ్బారావు, తాళ్లూరి పంగపతిరావు, సోలే పోతురాజు హరిజనుల పురోభివృద్ధికై హృదయ పూర్వకముగా పాటుబడుదునని వాగ్దానమిచ్చారు. చిన్నం శ్రీరామమూర్తి వందన సమర్పణ చేశారు.

వజ్రపుకొత్తూరులో

శ్రీకాకుళంజిల్లా టెక్కలి తాలూకా వజ్రపుకొత్తూరులో అక్టోబరు 2వ తేదీన స్వతంత్రపార్టీ కార్యాలయములో బాపూజీ మహాత్మాగాంధి శతజయంతి మహోత్సవం జరిగింది. పార్టీ కార్యాలయములో బాలబాలికలతో ప్రార్థన సమావేశము జరిపి బాపూజీ జీవిత చరిత్రను కొందరు పెద్దలు వివరించారు. బాలబాలికలకు మిఠాయి పంచిపెట్టారు.

హరిజనులకు, పేదలకు అన్నదానము చేశారు.

కొండపాటూరు

గాంధి శతజయంతి సందర్భంగా శ్రీ తరిగోపుల వీరయ్య గాంధిజీ విగ్రహం ప్రతిష్ఠ గావించారు. శ్రీ కాళిదాసు జండా ప్రతిష్ఠాపన గావించారు.

శ్రీయుతులు కె. సీతాపతిరావు, ఎం. వెంకటేశ్వర్లు టి.రామనాథం, ఎస్. నాగభూషణం ఎం. నాగభూషణరావులు ప్రసంగించారు. డా: పి. వెంకటేశ్వరరావు సభకు అధ్యక్షత వహించారు.

నెల్లిమర్ల పంచాయితీసమితి

నెల్లిమర్ల పంచాయితీసమితి కార్యాలయం గ్రామాలలోను గాంధి శతజయంతి ఉత్సవము జరుపబడింది. ఉదయం పాఠశాల బాలబాలికలు జాతీయ గీతములు, బాపూజీ ప్రీతికరమైన గీతములు విధుల గుండా పాడుచు ప్రభాత్ ఫేరి జరిపి పాఠశాలవద్ద సమావేశమై గాంధిజీ ఆశయములు తెలుసుకుని ప్రతిజ్ఞ తీసుకొన్నారు. హరిజనవాడలో పారిజాత కార్యక్రమము అమలు జరుపబడింది. సమితి సమాచార కేంద్రములో సమితి అధ్యక్షుడు డి. ఎస్. వి. వి. రామరాజు అధ్యక్షతను సమావేశం జరుపబడినది. శ్రీ పి. సాంబశివరావు ఎం. ఎల్. ఏ., బి. డి. ఒ. శ్రీ కె. శ్రీనివాసరావు శ్రీ దారా బాబూరావు, గాంధిశతజయంతి ఉత్సవ ప్రాముఖ్యత గాందేయ తత్వంలోని అహింసాయుత సామాజిక వ్యవస్థ హరిజన సంక్షేమం, మత సామరస్యం, జాతీయ సమైక్యత గాంధిజీ కలలు కన్న భారతదేశం గురించి ఉపన్యసించారు. సమితి సిబ్బంది, అధ్యాపకులు జాతీయ సమైక్యత, శతజయంతి ప్రతిజ్ఞను తీసుకొన్నారు.

బారువ

గాంధిజీ శతజయంతి నాడు ఉదయం జాతీయ పతాకావిష్కరణ పట్టణ కాంగ్రెసు కార్యాలయంవద్ద జరిగింది. గాంధిజీ చిత్రపటంతో పెద్ద పూలగేంపు జరిపారు.

ఒరిస్సా శాసనసభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ వి. నాయక్ ఆచార్య బహిరంగసభకు అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు మజ్జి తులసీదాసు, శ్రీ పసంతరావు వెంకట్రావు శ్రీ ఎస్. ఎస్. పాణిగ్రాహి శ్రీ మాన్ ఎస్. సి. వి. చక్రవర్తులు ప్రసంగించారు. బీద మహిళలకు చీరెలు పంచిపెట్టారు.

స్థానిక పట్టణ కాంగ్రెసు సంఘం కార్యదర్శి శ్రీ బి. సూర్యనారాయణ వందన సమర్పణ చేశారు.

అమ్మకంపన్ను విధింపులో కనిష్ఠ పరిమితి పెంచాలి

గుంటూరు వ్యాపారస్తుల విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, అక్టోబరు 18 : అమ్మకం పన్ను విధింపునకు కనిష్ఠ పరిమితిని రూ. 7500 నుండి రూ. 50 వేలకు సడలించాలని రాష్ట్రప్రభుత్వాన్ని ఆర్థిస్తూ, 12 పాయింట్ల ఇక్కడ కిరాణా చిల్లరవర్తక సంఘం ఆధ్వర్యాన ఏలూరు బజార్‌లో జరిగిన బహిరంగసభలో తీర్మానించారు.

భారత వాణిజ్యసంఘాల అధ్యక్షుడు శ్రీ పుచ్చాడ మృత్యుంజయరావు అధ్యక్షత వహించారు. పన్నురేటు పెంపుదలకు వర్తకులు నిరంతరం యిబ్బందులకు గురిఅవుతున్నారని పలువురు ఎత్తిచూపి వివరించారు.

శ్రీ మృత్యుంజయరావు మాట్లాడుతూ, 1937 లో ఉమ్మడి మద్రాసురాష్ట్ర ప్రభుత్వం మద్యపాన నిషేధం ప్రవేశపెడుతూ, దానివల్ల వచ్చే నష్టాన్ని భర్తీచేయుటకు అమ్మకంపన్ను ప్రవేశపెట్టారని చెప్పారు. పన్ను విధింపులోను, వసూళ్లలోను అనేక మార్పులు వచ్చాయని, అయితే 1937 లో ధరలనుబట్టి పన్ను విధింపునకు కనిష్ఠ పరిమితి రూ. 7500 లు నిర్ణయించబడిందని, కాగా ధరవరలు 10 రెట్లు పెరిగినా వ్యాపారులు పైపన్ను విధించడంలో కనిష్ఠపరిమితి సడలించకపోవడం శోచనీయమని శ్రీ మృత్యుంజయరావు పేర్కొన్నారు.

పట్టణ హోటల్ వర్కర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. వెంకట్రావు ప్రసంగిస్తూ, ఒరిస్సా, మైసూరు ప్రభుత్వాలు అమ్మకంపన్ను విధింపునకు కనిష్ఠ పరిమితిని సడలించాయని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడాఆ మేరకు సడలించాలని కోరారు. సమాజ శ్రేయస్సుదృష్ట్యా మద్యపాన నిషేధం రద్దుచేయాలని వర్తకులు కోరడం లేదని, ధరల పెరుగుదల దృష్టిలో పెట్టుకొని పన్ను విధింపునకు కనిష్ఠపరిమితిని పెంచాలని శ్రీ వెంకట్రావు సూచించారు.

సర్వశ్రీ జమిలి సమ్మూల్‌వార్, మర్రి బసవరాజు, గురజవోలు పాండురంగారావు, యిక్కల వెంకటరామారావు, డి. పాపయంతరావు, గార్లపాటి బాలయ్య ప్రభృతులు వర్తకుల సమస్యలను వివరిస్తూ ప్రసంగించారు.

కిరాణా వర్తకసంఘం ఉపాధ్యక్షుడు శ్రీ జాలూరి వెంకటేశ్వర్లు స్వాగతం చెప్పారు. శ్రీ తాడికొండ లక్ష్మీనరసింహారావు ఎంపిక సమర్పణ చేశారు.

నెల్లూరులో చిన్న రైతులకు స్టేట్ బ్యాంక్ బుణాలు

నెల్లూరు, అక్టోబరు 18 : చిన్నరైతులకు సులభంగా బుణాలు లభించేయదుకు కొత్తగా రూపొందించిన పథకంక్రింద నెల్లూరులో స్టేట్‌బ్యాంక్‌శాఖ క్రిందివారం సుమారు 900 మంది చిన్నరైతులకు మొత్తం 8 లక్షల రూపాయల బుణాలను మంజూరు చేసింది.

బుణాలు పుచ్చుకున్న రైతులలో 10 సెంట్లనుంచి 5 ఎకరములవరకు భూవసతి గలవారున్నారు.

బ్యాంక్ అధికారులు ఆ యా గ్రామాలకు వెళ్లి నేరుగా రైతులకు బుణాలు ఇచ్చారు. బుణాలు పుచ్చుకున్న రైతులను వేలికగా గుర్తుపట్టగలిగేందుకు బ్యాంక్ ఖర్చుపై రైతుల ఫోటోలు తీయించి ఒక పాస్ పోర్టు తమ వద్ద ఉంచుకుని మరొకపాస్ రైతుల గుర్తింపు కార్డులనిగా అంటించారు.

టాక్సీడ్రైవర్లు మొదలైన చిన్న వృత్తిదార్లకు కూడా బుణాలు ఇచ్చేపథకాన్ని బ్యాంక్ చేపట్టింది. ఉద్యోగంలేని వ్యవసాయ పట్టభద్రులకు భూములను కొనుక్కునేందుకు సహా 1 లక్ష రూపాయలు బ్యాంక్ ఇచ్చింది.

గ్రామీణ విద్యుదీకరణ పథకం క్రింద రాపూరు తాలూకాకు చెందిన రెండు గ్రామాలు. రైతులు చెల్లించవలసిన డిపాజిట్ మొత్తం బుణంగా, విద్యుత్ బోర్డుకు బ్యాంక్ చెల్లించింది. (స్వ. వి)

విచారపడవద్దు ప్రభాతగాంచిన లేపనాలు వాడండి
దద్దుర్లు, కురుపులు, తామర్లు, తెల్లమచ్చలు, దురద, గజ్జి, గోకుడు, పుండ్లు, 14 రోజులలో పూర్తి నివారణ
దేహపిలుపు, కుళ్ళుగా అలసిమైన, క్రమముగా కారిపోయిన, బాధతో కూడిన, లేక అగ్నిమాంద్యపు పిల్లలకు బాగుగ గుణమిచ్చును
1 అన్ని సందర్భములలోను తీర్చుముగాను, ఉపయోగమును పనిచేయును
2 పిల్లలకు అల్లోపతి లేకుండా రక్షణ కలిగించును
MFRS. SEENU & CO., MADRAS-21
Advt. Permitted under G.O. MS. No. 1121

నొప్పిని అతిశీఘ్రంగా తొలగించడానికి 'ఆస్ప్రో' మాత్రమే మైక్రోఫైన్‌డ్ చేయబడినది
AG.33 TL
పాతరకపు నొప్పి తీర్పు
క్రొత్త మైక్రోఫైన్‌డ్ 'ఆస్ప్రో' 15 కోట్లు సూక్ష్మ కణములు
ASPRO
నొప్పి నివారణకు మరియు జ్వరానికి వాడండి
నొప్పి నివారణకు మరియు జ్వరానికి వాడండి
ఏదికోసం క్రొత్త మైక్రోఫైన్‌డ్ 'ఆస్ప్రో'ను వాడండి: నొప్పి • తల నొప్పి • ఒళ్ళు నొప్పి • ఫ్లూ • జ్వరముతో కూడిన జలుబు • కీళ్ళ నొప్పి • గొంతుక నొప్పి • పంటి పోటు.
మోతాదు: పెద్దవారికి: రెండు బిళ్ళలు. అవసరమైతే మళ్ళీ వేసుకోండి. పిల్లలకు: ఒక బిళ్ళ, లేక డాక్టర్ సంహా ప్రకారము వేసుకోవలెను.
క్రొత్త మైక్రోఫైన్‌డ్ 'ఆస్ప్రో' నొప్పిని నివారించుటకు, ఇప్పుడు మీకు లభించే వాటిలో అతి ఆధునికమైన సాధనము.
క్రొత్త మైక్రోఫైన్‌డ్ 'ఆస్ప్రో' అతి శీఘ్రంగా నొప్పిని తొలగించును
విక్రోస్ (ఇండియా) లిమిటెడ్

ఏ ఏటికంటె ఆ యేడు ఇతర రిట్రెడెర్లకంటె టివియస్ అత్యధికంగా టైరులను రిట్రెడ్ చేస్తున్నారు
క్రొత్త టైరుమీద ఎల్లావేస్తారో అల్లాగె ట్రెడ్‌ను వేస్తాము
రిట్రెడ్ కావింపబడిన మీ టైరులో సూక్ష్మమైన నలుసులు ట్రెడ్‌ను వేరుచేయవచ్చు. టివియస్ అతి నైపుణ్యంగా వీటిని తీసివేస్తారు.
కేసింగ్ మీది దెబ్బలన్నీ రిపేరీ చేస్తారు. మేకులవల్ల కలిగిన చిల్లులు దారపల్ల కలిగిన కోతలు కుషన్ గమ్ పొరలతో నింపుతాము.
ట్రెడ్ లోపల ఒక చిన్న గాలిబుడగ చాలటైరు పేలటానికి — కాబట్టి క్యూరింగు ముందు క్యామిల్ బ్యాక్‌ను దిట్టంగా వేయబడును.
ఉత్తమ ఫలితాలకు, రిట్రెడింగుకు ఎన్నడు ఒక హామీ నిలవవున్న క్యామిల్‌బ్యాక్‌ను వుపయోగించము. దాని దళసరి చెడిపోకుండా ఎయిర్ కండిషన్డ్ గదులలో నిల్వచేస్తాము.
ఈ జాగ్రత్తలన్నితీసుకోవడం వల్ల ప్రతి టివియస్ రిట్రెడ్ అదనంగా మైలేజీని ఇస్తుంది; మీ టైరు రేసింగ్ బాగా వుంటే మీ టైరును తిరిగి తిరిగి రిట్రెడ్ చేయించుకోవచ్చు.
మీ టైరులను శ్రద్ధయుక్తంగా టివియస్ వారిచే రిట్రెడ్ యించుకోండి—భారతదేశంలో రిట్రెడ్ చేసే పెద్ద సంస్థ.
నిస్సందేహంగా నమ్మండి-టి.వి.యస్
సుందరమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్
TVS
ఫాక్టరీలు: తెంగబూడు-కోయంబత్తూరు-మదరాసు ఎర్నాకులం (కలమసేరి)-మదురై-సేలం-శిరింధరాబాదు-విజయవాడ
(టివియస్ వారి అంగసంస్థ)
S1/4672R

Densona-1351-TL

పెంపుడు పెంపుడానికి శక్తి
బోర్నవిటా శక్తి!



శక్తి, ఉత్సాహం
మరియు రుచికోసం
తోడుతలిచి బోర్నవిటా!

నిముషాలలో మాయమయిన జలుబు!

అమృతాంజనం

ప్రభావం వల్లన!

జలుబుతో కలవరపడి పడుకుకుని కుంగిపోకండి—వీలైన వెంటనే అమృతాంజనం పట్టగా రుద్దుకోండి. వెంటనే గుణం కన్పించి 75 సంవత్సరాలుగా ఇంటింటి దీపమై వెలుగుతోంది అమృతాంజనం! ఎప్పుడూ చేతి దగ్గర ఉంచుకోండి. అమృతాంజనం అందాలేని పెద్ద పేరాలోనూ, చిన్నపట్టాలలోనూ దొరుకుతోంది.

అమృతాంజనం 10 మొదలాలు కలిగినది నొప్పులకు, కీళ్ళనొప్పులను చప్పున వల్లా తగ్గిస్తుంది.

అమృతాంజన్ లిమిటెడ్,
మద్రాసు - బొంబాయి - కలకత్తా - న్యూ ఢిల్లీ - హైదరాబాదు - బెంగళూరు

ఆంధ్రపత్రిక

తుఫాన్ బాధితులకు సహాయనిధి

మే నెల 16 వ తేదీ నుండి 4 రోజులపాటు ఆంధ్రదేశం గుండెలదిరిపోయే గోదావరులు, పిల్లకాలువలు ప్రచండమైన తుఫానుతెచ్చిన గుర్తిచ్చి నష్టం, పంటలు ఎరదణ సంభవించి అపారమైన నష్టం వాటిల్లినది. వేలకొలది పంటలు చేలలోనే దెబ్బ తినిపోయాయి. విశేష జనష్టం, ధనష్టం సంభవించింది. ఎల్లవారూ పొంగిపోవడం, ఆవేశమంది నిర్నాశులైనారు. గనిధగా తుఫానువల్ల బాధ కాస్తవారు అవలం. ఈ బాధకు గురైనవారికి ఏదో కాయకష్టాన్ని వారు సమాధానం చేయగలం అనేది మైన వర్మం. అందుకుగాను ఆంధ్రపత్రిక తుఫాను బాధితుల సహాయార్థం నిధి ప్రారంభం చేసింది. కారణ పుణ్యగోదావరులు తోటివారికి సహాయం చేయడం పుణ్యకార్యం. సకల ఆంధ్రప్రజలేకాక, యావత్భారత ప్రజలకూడా ఈ పుణ్యకార్యంలో పాలుపంచుకుని తమ ధర్మాన్ని నిర్వహించగలరని మా విశ్వాసం. ప్రతి విరాళమూ రసీదుతో పేరుతోసహా ప్రకటించబడుతుంది. విరాళాలు పంపవలసిన ఆంధ్రపత్రిక 7, తంబుచెట్టి వీధి, మద్రాసు—1 చిరునామా. గాంధీనగరం, విజయవాడ—3 లో కూడా పంపించవచ్చును.

పెద్దలు, ప్రముఖులు ఎంతోమంది పాటుపడి "ఆంధ్ర ఎక్స్ట్రా రిలీఫ్ ఫండ్" అని ప్రచారం, కేరాఫ్ మేనేజరు, ఆంధ్రపత్రిక అని వ్రాయాలని అభ్యర్థన.

గుర్తుపెట్టి తెలుగుజెండ్ లిమిటెడ్
పేట, బేగంపేట, హైదరాబాద్ 50—00 మొత్తం: 1.67 015-08

క్రికెట్ :

భారత్ చే 9 కి 50 పరుగులు

హైదరాబాద్, అక్టోబరు 18 : ఇక్కడ నేడు పిచ్‌మీద గడ్డి కోసి వదిలేశారు. విశ్రాంతి రోజయిన రేపు కూడా ఈ విషయంలో లెక్కలు తీసుకోవాలి.

నిన్న ఈ పిచ్‌ని పరిశీలించి (పిచ్‌ఫిక్స్) ఇండియా వలసిందని న్యూజిలాండ్ ఒప్పుకోకుండా డ్రయింగ్ అన్నాడు. ఈ రోజున మ్యాచ్ చేయడానికి వీలులేదని అతడు అభ్యంతరం చెప్పాడు.

భారత్‌లో ఆస్ట్రేలియా జట్టు

బొంబాయి, అక్టోబరు 18 : భారత్‌లో ఆస్ట్రేలియా జట్టు పర్యటన అక్టోబర్ 31 న పూనాలో పక్షపు మందరంలో మూడు రోజుల క్రికెట్ మ్యాచ్‌తో ప్రారంభమవుతుంది.

ఆస్ట్రేలియా జట్టు భారత్‌లో అయిదు టెస్ట్ మ్యాచులు, నాలుగు మందల మ్యాచ్‌లలో పాల్గొంటుంది. ఆస్ట్రేలియా—భారత్ మధ్య జరిగే క్రికెట్ మ్యాచ్ ఇవి అవుతాయి.

ఆస్ట్రేలియాతో ఆడిన 20 టెస్టు మ్యాచ్‌లు భారత్ రికార్డు ఏమీ బాగా లేదు. 1964 లో మద్రాసు లో ఆస్ట్రేలియాతో ఆడిన మూడు టెస్ట్ మ్యాచ్‌లో ఒక మ్యాచ్ భారత్ గెలుచుకున్నది. రెండవది ఆస్ట్రేలియా గెలుచుకున్నది. మూడవ మ్యాచ్ డ్రా అయింది.

ఆకాశవాణి

సోమవారం, అక్టోబరు 20

హైదరాబాద్ —

405.4 మీ

ఉ. 6.30 వందేమాతరం 6.35 భక్తి రంజని 7.15 క్లాసికల్ 7.30 సంస్కృతం పాటం 7.45 క్లాసికల్ 8.30 సినిమా పాట

మ. 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 చిత్రగీతాలు 1.40 చిత్రగీతాలు 2.00 వార్తలు సమాచారం.

సా. 5.55 ప్రసార వివరాలు 6.25 వ్యవసాయదారులకు 6.30 గ్రామసీమల 7.15 సంగీతం 7.30 భక్తిగీతాలు 7.45 లేడీస్ కార్యక్రమం 8.15 మేనూరి కృష్ణమూర్తి 8.45 బాలవాణి 9.20 ఇతివృత్తం 10.35 జనగణమన.

హైదరాబాద్—బి

217.4 మీ

ఉ. 6.30 వందేమాతరం 6.45 ప్రాణ్ లైట్ సంగీత్ 7.00 భక్తిగీత్

మ. 2.00 కె. ఎస్. బిగ్ 2.20 సుగమ సంగీత్

రా. 8.00 కె. ఎస్. బిగ్. 8.25 కె. ఎస్. బిగ్ 9.00 చిత్రమాలిక 10.00 లవ్లీ బ్యాండ్ 10.30 జనగణమన

విజయవాడ

357. మీ

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 6.50 పాటం పాడు 7.15 హైదరాబాద్ వారి 7.30 సంస్కృత పాటం 7.45 సంగీత భజన 8.30 హైదరాబాద్ వారి

మ. 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 చిత్రతరంగిణి 1.40 సినిపాటలు

సా. 5.30 వేణువు 6.15 పంచదారు సంగీతం 6.25 వ్యవసాయదారులకు 6.30 భక్తి రంజనీం 6.45 గాంధీజీ రచనలు 7.15 పాటలు 7.45 లేడీస్ కళాశాల 8.15 ఛిన్నపుంజి రాగి 8.25 వాద్యబృందం 9.15 వరాలరంగడి 9.30 నాటిక 10.35 జనగణమన.

మద్రాసు—ఎ

416.7 మీ

ఉ. 6.00 వందేమాతరం 6.55 వాద్య స్వరం 7.30 ఎస్. జయరామన్ 8.45 చిత్రగానం 9.15 నాటిక 9.45 సంగీత మంజరి 10.00 నాదస్వరం 10.30 మధురగీతం

మ. 12.00 చిత్రగానం 1.30 చిత్రగానం గానం 1.40 వాద్యగోష్ఠి

సా. 6.30 సదాశివన్ త్రయం 6.45 చిత్రగానం 8.00 శ్రోతల కోరిన పాటలు 8.30 సంస్కృత కార్యక్రమము 9.30 గాంధీజీ ఆత్మకథ 9.45 రాగం, తానం, పల్లవి 11.00 జనగణమన.

ఆంధ్ర పత్రిక అభ్యుదయ కళా మండలి సహాయార్థము

శ్రీకృష్ణా టాకీస్ (మింట్ మద్రాసు - 21) లో
20-10-69 (విజయదశమి) ఉ॥ 10 గం. కు
పిక్చర్స్ వారి బంగారు పిచిక (తెలుగు)
తారాగణం: చంద్రమోహన్ విజయ నిర్మల శాంతకుమారి, రాజబాబు మొ.
దర్శకత్వం బాపు
కథ, మాటలు: ముళ్ళపూడి వెంకటరమణ ; సంగీతం. కె. వి. మహాదేవన్

మనిషికి మరో పేరు
దుర్గా సిమెంటు

కట్టడ మేదైనా వాడేది దుర్గా పోర్ట్‌లాండ్ సిమెంటు. గత ముప్పది సంవత్సరాలుగా సాటిలేని మేటి.

DURGA CEMENT

ఇప్పుడు విరివిగా దొరుకుతున్నది

AC 102-78

ఆంధ్రా సిమెంట్ కంపెనీ లిమిటెడ్
విజయవాడ.

Kalpana